గాంధి-వేవెల్ సమాదేశ సన్నాహాలు
2—వ పేజీ

రాష్ట్ర ఆహారపరిస్థితి
—4-వ పేజీ

ఆంధ్రపత్రిక.

డాక్టర్ పట్టాభిగారితో ఒక రోజు కాలక్షేపం
—3-వ పేజీ

వేవెల్‌సూచనల విమర్శ
—4-వ పేజీ

316419

The Andhra Patrika, Madras. | Regd. No: 1118 | Vol 32. | TUESDAY. 19th June, 1945. | No. 66. | వెల ఒకఅణా. | Founder : K. Nageswara Rao.

సిమ్లా సమావేశానికి రావలసిందని ఆజాద్‌కు వైస్రాయి ఆహ్వానం

వర్కింగ్ కమిటీ సమావేశం

బొంబాయిలో జూన్ 21-వ తేదీ గురువారంనాడు

ఆచార్యకృపలానీకి మౌలానా ఆజాద్ తంతివార్త

కలకత్తా, జూను 17. మౌలానా అబుల్ కలాం ఆజాదుగారు కాంగ్రెసు వర్కింగు కమిటీయొక్క అత్యవసర సమావేశం జూను 21 తేదీని బొంబాయిలో జరుపుటకు నిశ్చయించారు. అవసరమైతే కాంగ్రెసు ప్రధానకార్యదర్శియగు కృపలానీ గారికి తెలియచేస్తూ తంతివార్తను పంపించారు. ఈ జయూరు సమావేశము నిష్పక్షపాతపుటకుగల కారణములను ఆజాదుగారే తెలియజేశారు.

"ప్రస్తుత పరిస్థితులను గూర్చి చర్చించుటకు వర్కింగుకమిటీ సమావేశమును వీలైనంత త్వరలో జరుపవలెనని కోరుచు గాంధిమహాత్ముడొక తంతివార్తను నేడు నాకు పంపియున్నాడు. వర్కింగుకమిటీ వీలైనంత త్వరలో ఒకసారి సమావేశము కావలెనని నాకు కూడా సంకల్పంగానే ఉన్నది. అందుచేత అట్టి సమావేశానికి దగ్గరతేదీ ఒకటి నిర్ణయించుచు వర్కింగుకమిటీ మెంబర్లలో చాలామంది ప్రస్తుతం బొంబాయిలోనే ఉన్నారు గనుక, బొంబాయిలోనే జూను 21 తేదీని మీటింగును జరుపదలంచితిని.

నాయకుల ప్రయాణం

పంచగని, జూను 18: మహాత్మాగాంధి రేపు మధ్యాహ్నం బయలు దేరి పూనా వెడతారని శ్రీ ప్యారేలాల్ ఒక ప్రకటన చేశాడు. ఆయన ఆరోగ్యతి పూనాలోని ప్రకృతి చికిత్సాలయంలో గడిపి యెల్లుండి బొంబాయి బయల్దేరి వెడతాడు.

పటేల్

సర్దార్ వల్లభాయ్ పటేల్ కూడా రేపే బయల్దేరి పూనావెళ్లి అక్కడ్నించి సాయంత్రం 7-15 బండిలో బొంబాయి వెడతారు.

ఆచార్య కృపలానీ రాక

బొంబాయి, జూన్ 18: కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆచార్యకృపలానీ ఈ దయం కరాచీనుంచి విమానంలో ఇక్కడికి వచ్చారు.

సర్దారు వల్లభాయి పటేలు గారు బొంబాయికి జూను 19 తేదీని చేరుతారు. వారికి అచట స్వాగతమిచ్చుటకు ఏర్పాట్లు చేస్తున్నారు.

టెలిఫోనులో ఆజాద్, రాజన్‌బాబు సంభాషణ

డా॥ రాజేంద్రప్రసాదుగారు (కాంగ్రెసు వర్కింగుకమిటీ సభ్యులు) విన్నటిదినం టెలిఫోను ద్వారా మౌలానా ఆజాదుగారితో సంభాషించారు.

వైస్రాయి సూచనలనుగూర్చి అధికారరీత్యా నివేదించునట్టి కాగితమేదీ యును ఇంతవరకు వేవెల్ వద్దనుంచి ఆజాదుగారికి రాలేదు.

ఆజాదుగారు పంటినొప్పికి కలకత్తాలో చికిత్సచేయించుకొనుచున్నారు. చికిత్స చేయించుకొన్నతోడనే పంచగనికి వెళ్లి మహాత్ముల్ని కలిసికొని వస్తారుతారు.

అర్జంటుగా వర్కింగుకమిటీ మీటింగును జరుపవలసివచ్చిన వల్ల భాయి దేశాయిగారున్నూ శంకరరావు దేవుగారున్నూ ఆజాదుగారికి తంతివార్త పంపించారు. జూను 20 తేదిని బొంబాయిలో సమావేశం జరుపవలెనని కోరిరి. మహాత్ముడు కూడా ఆజాదుగారికి తంతివార్త పంపించెను. జూను 25 తేదీని జరుగబోవు సిమ్లా-సభకు కాంగ్రెసు తరఫున ఆహ్వానింపబడిన గాంధిమహాత్మునకు భూలాభాయి దేశాయి ప్రభృతులకు యివ్వవలసిన సలహాలను వర్కింగు కమిటీ యివ్వవలసియున్నది. గనుక, అందుకొరకైనా వర్కింగుకమిటీ త్వరగా జరుపవలెనని కోరిరి.

వర్కింగుకమిటీ సభ్యులను శంకరరావు దేవుగారు పంచగనుండి పూనాకువెళ్లిరి

హరిపురా, జూను 18: ఆచార్య కృపలానీగారు నేడు ఉదయము బొంబాయికి విమానంమీద వెళ్లినారు. అచటినుండి పంచగనికి వెళ్లనున్నారు.

హరికృష్ణ మెహతాబుగారు (కాంగ్రెసు వర్కింగుకమిటీ సభ్యులు) నేడుదయం కలకత్తాలో ఆజాదు గారింట్లో వారిని కలిసికొని మాట్లాడిరి. ప్రస్తుత రాజకీయ పరిస్థితులనుగూర్చి మాట్లాడిరి. మెహతాబుగారు రేపు సోమవారం తిరిగి కటకం (ఒరిస్సా) పోవుచున్నారు.

కాంగ్రెసు వర్కింగుకమిటీ సభ్యులకు ఆహ్వానం

కలకత్తా, జూను 18: కాంగ్రెసు వర్కింగుకమిటీ సభ్యులకు వేర్వేరుగా ఆహ్వానమును పంపుటకు వ్యవధిలేదు. గనుక బొంబాయిలో జూన్ 21 తేదిని జరుగు కాంగ్రెసు వర్కింగుకమిటీ సమావేశానికి సభ్యులందరు విచ్చేయవలెనని పత్రికాముఖమునే ప్రకటన చేయుచుమనవని అబుల్ కలాం ఆజాదుగారు తెలియజేస్తున్నారు.

ఆసఫ్‌అలీ కృతజ్ఞత

న్యూఢిల్లీ, జూన్ 17: పంతొమ్మిదవ శతాబ్దాలో ఉపన్యాసం చదివి ఆసఫ్ అలీ టెలిగ్రామిచ్చాడు: 'దేశభక్తి పాత కావలసిన విద్యార్థులకు తరుచుబక్కి, పేదబాబ, హిందూసంప్రదాయ చారిత్రపైనందుకు యావత్కాలం నా కృతజ్ఞత తెలుపుకొంటున్నాను. గడచిన తొమ్మిదవ నెలల్లో ధైర్యమాపు అందుతుందనే ఆశైనా లేక ఎన్నోసార్లు నేను ఇదే కొనఊపిరి అనుకొంటూ వచ్చాను. దేశానికి లాభించి, మన ముఖ్యులను ప్రలోభించగలిగితే ఎంతటి కష్టమైనా, సుఖమైనా సహించడం సాధ్యమైనదేనని నేను గట్టిగా నమ్మాను.

అధికారపూర్వకంగా ఢిల్లీలో తెలుస్తున్న వార్త

మొత్తం 22 మంది నాయకులకు ఆహ్వానాలు

న్యూఢిల్లీ, జూన్ 18: సిమ్లాలో జూన్ 25-వ తేదీన జరగబోతున్న నాయకుల సభకు రాష్ట్రపతి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్‌ను ప్రభుత్వం ఆహ్వానించిందని అధికారపూర్వకంగా తెలుస్తున్నది. ఆజాద్‌నుకూడా కలుపుకొని సిమ్లా సభకు మొత్తం 22 మంది పెద్దలు హాజరవుతారన్నమాట.

కేంబ్రిడ్జి హర్షం

కేంబ్రిడ్జి, జూన్ 17 'బ్రిటిషుప్రభుత్వం ఎట్టకేలకు మిమ్మల్ని విడుదలచేసినందుకు కేంబ్రిడ్జి విద్యార్థులలో చాలా సంతృప్తిభావం కలిగింది.' అని కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయ యూనియన్ అధ్యక్షుడు శ్రీ సుబ్రతరాయ్ చౌదరి పండిత జవహర్‌లాల్ నెహ్రూకు కొకసందేశం పంపించాడు. జవహర్‌లాల్ నెహ్రూకు మజ్లిస్ గౌరవ సభ్యులలో ఒకడు.

ఈ విడుదల న్యాయదృష్టితో జరుగవలసినది, కాయలేయ కారణాలకే జరిగిందనీ, ఏమైనప్పటికీ, సవర్ణ హిందువులకూ ముస్లిములకూ సమాన ప్రాతినిధ్యం ఆధారంగా జరిగే మన విమర్శన మార్పులలో సహకారం నిమిత్తం కాంగ్రెసును ఆహ్వానించగం అసంబద్ధమనీ ఆయన ఆ సందేశంలో తెలిపాడు.

'భారతదేశ నాయకత్వమైన మహాత్మాగాంధి, మౌలానా ఆజాద్, మీరూ అవలంబించే విధానంలో పూర్తి విశ్వాసం కలిగిఉంటాము. యూరపులో అభ్యుదయ శక్తులు ఫాసిజంపై విజయం సంపాయించాయి. కొనిస్థిరమైన ప్రపంచ వ్యవస్థానిర్మాణానికి సామ్రాజ్యతత్వం ఇంకా ఆటంకంగానే ఉన్నది. అట్టి ఈ ప్రాంతాన్ని జగ్రత్తపరచి చూపవలసి.

ఆజాద్‌కు స్థానం ఇస్తే, ముస్లింలీగ్ ప్రాతికూల్యం?

కొత్తప్రతిపాదనలపై ఢిల్లీవర్గాల అభిప్రాయాలు

కేవలం వ్యక్తిగత హోదాలలో కాంగ్రెసువారు కార్యవర్గంలో చేరతారా?

("ఆంధ్రపత్రిక" విలేఖరి)

న్యూఢిల్లీ, జూన్ 16: ప్రతికౌన్యాఖ్యానాలను బట్టి చూస్తే, వేవెల్ ప్రతిపాదనల ఎడ మొత్తంమీద సుముఖభావమే కనిపిస్తున్నది. "హిందూస్థాన్ టైమ్స్," "స్టేట్స్‌మన్" పత్రికలు వేవెల్ పథకాన్ని బలపరుస్తున్న వి. ముస్లింలీగ్ పత్రిక "డాన్" ప్రతిపాదనలను విమర్శిస్తున్నప్పటికీ, నిరాకరించలేదు. ప్రధానమైన, ప్రాథమిక మార్పులను ప్రవేశపెడితేనే గాని, ఈ ప్రతిపాదనలను ఆమోదించడానికి వీల్లేదని "నేషనల్ కాల్" పత్రిక వ్రాస్తున్నది.

"హిందూస్థాన్ టైమ్స్" పత్రిక 'బర్మింగ్‌హాంలోని ప్రముఖ భారతీయులు' పంపిన వ్యాసాన్ని పెద్ద పెద్ద అక్షరాలతో మాడురోజుల క్రితం ప్రకటించింది ఈ వ్యాసంవల్లనే ఈ పత్రిక ధోరణి బోధపడుతున్నది. ఈ వ్యాసంలోని సారాంశం ఇది: "రాష్ట్ర ప్రభుత్వాలు పాగిస్తున్న కాంగ్రెసు మంత్రులు గాంధీ నామా ఇచ్చారు కదా అందువల్ల మనకు వచ్చిన అవకాశమేమిటి? భారతసమస్యా పరిష్కారానికి అప్పటిలో జరిగిన ప్రతిపాదనలను తోసివేశాము గదా, అది సబబైనదనేనా? మనం తప్పుచేయలేదని చెప్పుకోవానికి వీల్లేదు. అట్లాంటిపుడు, ఇక మీద వైనా తప్పులు చేయకుండా చూడడం మంచిపనికాదా? అందువల్ల ఇప్పుడు మనం ముందడుగు వేయడమే గత్యంతరం. మహాత్ముని ఆత్మీయమైన నిర్మాణ కార్యక్రమాన్ని కొనసాగించడానికైనా, మనం అధికారంలో వుండడం అవసరం."

మొత్తంమీద ఈ కొత్త ప్రతిపాదనలను జిన్నాకు సంపూర్ణవిజయంగా పరిగణించవచ్చు. సవర్ణహిందువులతో ముస్లిములకు సమానప్రాతినిధ్యం వుంటుంది; కాబట్టి ఏర్పడే తాత్కాలికప్రభుత్వం ప్రస్తుత రాజ్యాంగానికి లోబడే పనిచేస్తుంది. ఈ తాత్కాలిక ఏర్పాట్లు భావిరాజ్యాంగ నిర్మాణానికి ఏవిధమైన ప్రతిబంధకమూ కాజాలవంటున్నారు. పాకిస్థాన్ విషయమైనా కూడా సూచనప్రాయంగా తేలియజేశారు. అమెరికా దీన్ని ఆమోదించినట్లే కనిపిస్తుంది.

కాంగ్రెస్ హిందూసంస్థేనని గాంధీగారు తరుచు చేసిన వాదనను సైతం ఆమోదించినట్లు తెలుస్తుంది ఈప్రతిపాదనలలో జిన్నా తర్వాత గెలుపునుచ్చినవ్యక్తి డా॥ అంబెద్కర్. పూనా సదస్సుకు భిన్నంగా షెడ్యూల్డు జాతులకు ప్రత్యేక ప్రాతినిధ్యం లభ్యమైంది. మైనారిటీ వర్గాలకు కొత్త కార్యవర్గంలో ఎన్ని స్థానాలు ఇచ్చేదీ ఈ ప్రతిపాదనలలో తేలలేదు. ముస్లిములకు మాత్రమే సవర్ణ హిందువులతో సమాన ప్రాతినిధ్యంవున్నది. వైస్రాయి కార్యవర్గ నిర్ణయసంఘం నిర్మాణాన్ని బట్టి 6 కోట్లమంది షెడ్యూల్డు తరగతుల ప్రజలకూ, 60 లక్షల సిక్కులకూ సమాన ప్రాతినిధ్యం ఇచ్చినట్లు స్పష్టపడింది. ఇది అన్యాయమని చెప్పలేనప్పటికీ లేదు. షెడ్యూల్డు తరగతుల ప్రజలకు కూడా సమాన ప్రాతినిధ్యం సాధించడానికి డా॥ అంబెద్కర్ గారు ఏమి చేయబోతున్నారో ఇంకా తెలియడం లేదు. కార్యవర్గ నిర్ణయ సంఘం ఈ అంశాన్ని తేల్చవచ్చు.

"డాన్" పత్రిక సంపాదకీయాన్ని బట్టి, జనాబ్ జిన్నాగారు కార్యవర్గసభ్యుల పేర్లను నామినేట్ చేసే పద్ధతినీ, నిర్ణయ సంఘంలో ఆజాద్‌కు స్థానం వుండకూడదనీ ప్రతిఘటించవచ్చు.

రెండు ప్రధాన పక్షాలకు సమాన ప్రాతినిధ్యం వుండాలని వేవెల్ అంటున్నాడు కాబట్టి మరొక ముస్లిమును తీసుకవచ్చి కాంగ్రెస్ వారు ఇందులో ఇరికించదలిస్తే, అందుకు లీగ్ ఒప్పుకోదని డాన్ వ్రాస్తున్నది.

వేవెల్ ప్రతిపాదనలలో కాంగ్రెస్ పరిస్థితి ఏవిధంగా పరిణమించిందీ పరిశీలించి తెలుసుకుందాము.

ఆగస్టు తీర్మానాన్ని ఉపసంహరించుకోవలసిన అగత్యం లేకుండానే కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ సభ్యులు విడుదలై నారు. తిరిగి రాష్ట్రప్రభుత్వాలను ఏర్పాటు చేయవలసిందని కూడా కాంగ్రెసును ఇప్పుడు కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు మిశ్రమ మంత్రివర్గాలగా బహుశా నడుపబడవచ్చు. మిశ్రమ మంత్రి

2 వ పేజీ చూడుడు

సవర్ణహిందువులకు, ముస్లిములకు సమానప్రాతినిధ్యసమస్య

ఇందుకు కాంగ్రెస్ ఒప్పుకోదని సర్దార్ పటేల్ వివరణ

"కాంగ్రెస్ వివిధవర్గాలకూ చెందిన జాతీయసంస్థ

పంచగని, జూన్ 17: వైస్రాయి చేసిన కొత్త ప్రతిపాదనలను గురించి వల్లభాయి పటేల్‌గారు ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు "వైస్రాయి ప్రకటనలో గమనించవలసిన వాక్యం ఒకటి వున్నది. కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ సభ్యులుగా గాక, సాధారణ కాంగ్రెస్‌వాదిగా ఈ వాక్యాన్ని గురించి నా అభిప్రాయాన్ని చెప్పవలసివున్నది. సవర్ణహిందువులకూ, ముస్లిములకూ సరిసమాన ప్రాతినిధ్యం వుండి తీరాలన్నదే ఈ వాక్యం.

ఈ పరకును పాటించక తప్పనట్లయితే, సిమ్లాసమావేశంలో కాంగ్రెసు సంస్థకు స్థానమే లేదు. కాంగ్రెసు ఏ ఒక తెగకో సంబంధించిన సంస్థకాదు. వివిధజాతులకూ వివిధతెగలకూ ప్రాతినిధ్యం వహిస్తున్న సంస్థ. ముస్లిములు, హిందువులు క్రిస్టియనులు, పార్సీలు ఎవరైనా ఈ సంస్థకు అధ్యక్షులు వహించవచ్చు. ఇదివరలో వహించారు. ఈ విధంగా మరరీత్యా జరిగే విభజనపై చేసే ఏర్పాట్లలో జాతీయ వాదిని నని చెప్పుకొనే ఏవ్యక్తీ పాల్గొనజాలడు." ఇదే అభిప్రాయాలను ఒక్కతానే గాకుండా, ప్రస్తుతం గాంధిజీతో వున్న కాంగ్రెసువారందరూ కలిగివున్నారనికూడా సర్దార్ పటేలుగారికి తెలియజేస్తున్నారు. వర్కింగ్‌కమిటీ సమావేశం చర్చజరిపే వరకూ తానేమి వ్యాఖ్యానించజాలనని కూడా పటేల్‌గారు అన్నారు. వర్కింగుకమిటీ సభజరపవలసిందని అజాద్‌కు తంతి ఇచ్చారట.

'కార్యవర్గనిర్ణయానికి కట్టుబడివుంటాను'

ఒరిస్సా మాజీప్రధాని ప్రకటన

కటకం, జూన్ 17: ఒరిస్సా మాజీ ప్రధాని శ్రీ విశ్వనాథదాస్ కోరాపుట్టి జిల్లాలో సంచారంచేసి నేడే ఇక్కడికి తిరిగివచ్చాడు. అ. ప్రె. విలేఖరితో మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యవర్గం ఏమి నిర్ణయంచేస్తే దానికి తాను కట్టుబడి ఉంటానని, మహాత్మాగాంధికి విధేయుడుగా ఉండి, కార్యవర్గానికి అనుచరుడుగా ఉంటానని అన్నాడు.

క్రిప్స్ ప్రతిపాదనల కంటే లేశమాత్రం మెరుగే

వేవెల్ ప్రతిపాదనలు క్రిప్స్‌ప్రతిపాదనలకంటే లేశమాత్రం మెరుగుగానే ఉన్నాయని పంచగనిలో ఒక ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు అభిప్రాయపడినాడు. భారతదేశంలో బ్రిటిష్ హైకమిషనర్‌ను నియమిస్తారన్న విషయం ఆయనకు తృప్తిగొలిగించింది. ఈ రెండుతేలాల సంబంధ బాంధవ్యాలను హైకమీషనరే పరిచూస్తూ ఉండేటట్లయితే అధికారవేళ ప్రతిపత్తికి ఇదొక నిదర్శనమైన హామీ అని భావించవచ్చునన్నాడాయన. విదేశ వ్యవహారాల శాఖను భారతీయుల పరం చేస్తామనడం కూడా క్రిప్స్ ప్రతిపాదనలపై ఇంకో మెట్టు పైకి పోవడమే నన్నాడు.

వీటిలో అధికారం విషయమై కామన్స్‌లో అమెరీ చేసిన వివరణ కూడా కాంగ్రెస్ వర్గాలలో అనుకూల్యమే పొందింది. కాంగ్రెస్ కార్యవర్గం ప్రతిపాదనలను పరిశీలించేందుకుముందు ఇంకా ఒకటి రెండు విషయాలలో స్పష్టీకరణ, సర్దుబాటు అవసరం అయినప్పటికీ ఇంతవరకూ ఆశ్చర్యకరమైన అనుకూల భావం ఏమీ వెల్లడికాలేదు.

ఇవ్వాళ సర్దార్ పటేలుచేసిన ప్రకటనవల్ల, కాంగ్రెస్ కేంద్రప్రభుత్వంలో మత విషయాలు ఆధారంగా ప్రాతినిధ్యం అంగీకరించనదని అనిపిస్తున్నా, రాజకీయపక్షాలుగా లీగుకాంగ్రెసులకు సమానప్రాతినిధ్యం ఉండడానికి కాంగ్రెసు ప్రతికూలం అనడానికి వీలులేదు.

వైస్రాయికి గాంధి లేఖ

విమానంలో వెళ్లిందట

బొంబై, జూన్ 17: మహాత్మాగాంధి వైస్రాయికి పెద్ద ఉత్తరం వ్రాసినట్లు తెలుస్తున్నది. ఆ ఉత్తరంలో ఆయన కొన్నిఅంశాలను స్పష్టీకరించవలసిందని కోరాడట. వైస్రాయి రేడియో ఉపన్యాసంలో వాడిన 'సవర్ణ హిందువులు' అన్నమాట విషయమైతన అభిప్రాయాన్ని ఖచ్చితంగా తెలిపాడట కూడా.

ఈ ఉత్తరాన్ని ప్రత్యేకం ఒక మనిషి చేతికిచ్చి అతణ్ణి విమానంలో ఢిల్లీ పంపారు. 18-వ తేదీన గాంధిజీ వైస్రాయ్ కిచ్చిన టెలిగ్రాంలో ఉదాహరింపబడిన ఉత్తరం ఇదే.

ఈ ఉత్తరానికి వైస్రాయ్ పద్దతుంచి వచ్చే జవాబుమీదనే సిమ్లా సమావేశం సందర్భమై కాంగ్రెస్‌వారి నైఖరి ఆధారపడి ఉంటుందని తెలుస్తోంది.

గాంధిజీకి వేవెల్ జవాబు

అజాద్‌ను ఆహ్వానించినట్లు ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 18: గాంధిజీ 16 వ తేదీన వ్రాసిన జాబుకు జవాబిస్తూ అబుల్ కలాంఆజాద్‌కు సిమ్లా సభకు హాజరు కావలసిందని ఆహ్వానం పంపడమైనదని రాజప్రతినిధి వేవల్ తెలిపినారు. గాంధిజీ తెలిపిన ఇతర విషయాలకు జవాబిస్తూ "ప్రతిపాదనలు చర్చించుటకు అర్హమైన వనుకాకాబా" అన్నదానికి ప్రస్తుతం సమాధానంకావలసి ఉన్నదనీ, ఇతర విషయాలు సమావేశంలో చర్చించవచ్చుననీ వేవల్ తెలిపినారు.

చర్చిల్‌కు గాంధిజీ లేఖ

పంచగని, జూన్ 18: 1944 జులై 17 న గాంధీజీ బ్రిటిష్ ప్రధానమంత్రికి వ్రాసిన ఉత్తరం నేటికి లోకానికి వెల్లడిస్తూ మహాత్ముడు ఇలా తెలుపుకున్నారు:

నిరుడు పంచగనిలో ఉండగా బ్రిటిషు ప్రధానికి వ్రాసిన ఉత్తరం ఇపుడు వెల్లడించే తరుణం కావచ్చును. జులై 17 వేకువజామున కాయితే ఆజం జిన్నాకు సుజరాతీలో ఉత్తరం వ్రాసిన సమయంలోనే ఈ ఉత్తరమూ వ్రాసి వైస్రాయి ద్వారా బట్వాడా కావలెనని పోస్టుచేశాను. దురదృష్టవశాన ఆ ఉత్తరం చేరలేదు. చివరకాలం వేచి వేచి 1944 సెప్టెంబరు 10 న కాయితే ఆజంను బొంబాయిలో కలుసుకోబోయినపుడు ఇక దాని విశేషం తీరిపోయింది. కనుక చేరిందో లేదో నని వాకబు చేశాను. ఆ ఉత్తరం చేరలేదని సెప్టెంబరు 13 న వైస్రాయి ఆంతరంగిక కార్యదర్శి వ్రాసిన జవాబు చూచి ఆశ్చర్యపోయాను. ఆ ఉత్తరమంటే ఏదో ఎంతో ప్రధానంగా ఎందుకున్నందున దాని నకలు ఒకటి తీసి సెప్టెంబరు 17 న మళ్లీ పంపాను. ప్రధానమంత్రికి అది పంపవలసిందని మళ్లీ అడిగాను.

జూలై 17 న వ్రాసిన ఆనా ఉత్తరం లోకానికి ఉద్దేశించిందికాదు. అది పవిత్రమని నేను ఎందుకున్నానుకాని దాని పుణ్యాలక్షణం చెడకుండా ప్రచురించవలసినసమయం ఎప్పుడైనా వారాలవచ్చునని తోచింది

అందుకని 1944 డిసెంబరు 13 న వైస్రాయికి ఉత్తరం వ్రాశాను. అవసరపడినపుడు ఉత్తరం ప్రచురించటానికి అనుమతిస్తాడేమో ప్రధాన మంత్రిని విచారించి తెలపమని అడిగాను.

ఈ సందర్భం తెలుపుతూ ఉత్తరాన్ని ప్రచురించటానికి ప్రధానమంత్రి అంగీకరించాడని వైస్రాయి కార్యదర్శిచేత జవాబు వ్రాయించాడు.

ఉత్తరం

దిల్కుషా పంచగని, జులై 17, 1944

ప్రధాన మంత్రిగారికి: మీరు పన్న "దిగంబర ఫకీర"ని వర్ణించినట్లు విన్నాను. ఈ కేవల "దిగంబర ఫకీరు"ను అణిచివేసే కోరిక, మీకుకద్దని తెలుస్తున్నది.

ఫకీరుగా జీవించవలెనని చిరకాలంనుంచీ యత్నిస్తున్నాను. అంటే కాక దిగంబరిగా కూడా జీవించ యత్నిస్తున్నాను. కాని అది మరీ దుష్కరం. ఈ మాటలను మీరు ఇలా ఉద్దేశించకపోయినా పెట్టుకిందనే భావిస్తున్నాను. కనుక ఆశీర్భావంతో మీకు వ్రాస్తున్నాను. నన్ను విశ్వసించి నా ప్రజల శ్రేయస్సుకోసమూ, తద్వారా లోకప్రజల శ్రేయస్సుకోసమూ నన్ను ఉపయోగపరచుకోవలసిందని మిమ్మల్ని అడుగుతున్నాను.

మీ ఆప్తమిత్రుడు. ఎమ్. కె. గాంధి.

1—5—45 నుండి
"కోప్రాజ్ టెండర్‌గం"
"కోప్రాజ్ వైట్"
టూత్ పేస్టుల ధరలు యింకను తగ్గింపబడినవి.
మద్రాసు డిస్ట్రిబ్యూటర్లు:
ఓరియంటల్ మర్కంటైల్ ఏజన్సీ,
ఆర్మీనియన్ స్ట్రీట్, మదరాసు.
కోప్రాజ్ టూత్ పేస్టు రసాయనద్రవ్యాలు మిళితమైవున్నాయి
KOP
Highly concentrated
ప్రతిచోటనూ దొరుకుతుంది.

సంతాన ప్రదాయిని
మందు ఖరీదు రూ. 3 లు మాత్రమే
వివాహం ఐన తర్వాత చాలాకాలం వరకు బిడ్డలుకలుగని స్త్రీలు మా మందును వరసగా మేడురాత్రులు పుచ్చుకొన్న సంతానవతులగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్" వాడవలెను. 8 వ రాత్రినుండి నియమం అక్కరలేదు.
ఈ మందు వేలమంది స్త్రీలకు సంతానభిక్షపెట్టింది.
ఒక "ప్రెగ్నాల్" సీసాలో 7మోతాదులుండును.
వెల రు. 2/8/- పోస్టేజి రు 0-9-0 వేరు.
ఆర్డర్లను యీ దిగువ అడ్రసుకు పంపుకోండి:—
లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,
సి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ. 1 (2-30)
LADY DOCTOR, ZENANA DAWA KHANA,
C. D. T. Post Box 34, DELHI.

గంటల పంచాంగం

పార్థివ సం॥ జ్యేష్ఠ శు॥ నవమి
1945 సం॥ జూన్ 19 మంగళవారం
సూ॥ నవమి గ 11-50 మా గ 1-51 వ
రా 10-39 మొ 12-25 కు.
శు॥ దశమి జూన్ 20 బుధవారం
బు॥ సూ గ 1-34 సా 4-11 వర్జ్యం
రా 10-25 మొ 12-10 కు.

ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ జ్యేష్ఠ శు॥ నవమి
మంగళవారము

సిమ్లా సమావేశము

ఢిల్లీకంటే సిమ్లా చల్లగా ఉంటుంది కనుక నాయకులసభను సిమ్లాలోనే ఈ నెల 25 వ తేదీన జరపడము మంచిదని తోచినట్లుగా లార్డ్ వేవెల్ తన రేడియో ప్రసంగములో తెలిపినారు. ఢిల్లీ ఎండలు స్థిమితమనస్కులై, సావధానముగా ధాయకులు తమ ప్రతిపాదనలను పరిశీలించుటకు అననుకూలమని భావించి ముందుగానే జాగ్రత్తపడియుండవచ్చును. లేదా వరంభాషణలను, చర్చలను ఆవేశాలకు తావివ్వక, ప్రశాంతముగా జరుపవలసిందని ప్రచ్ఛన్నంగా సూచించియుండవచ్చును. ఏమైనా నాయకుల సభ మంచి, అనుకూల వాతావరణములో జరుగవలసిన ఆవశ్యకతను లార్డ్ వేవెల్ గుర్తించినారనుటకు సందేహములేదు.

స్థలనిర్ణయము విషయమై చూపిన శ్రద్ధ, ముందుగా తీసుకొనిన జాగ్రత్త ఇతర విషయములలోనూ చూపి ఉండిన 'ప్రథమ కబళములోనే మక్షికాపాతము' సంభవించి యుండెడిది కాదు. కాంగ్రెసు నిర్బంధితుల నందరినీ బేషరతుగా విడుదలచేసి, కాంగ్రెससంస్థ అన్నింటిపైనా నిషేధము తొలగించి ఉన్న సందర్భములో సిమ్లా సమావేశ విజయావకాశములు అధికమై ఉండెడివి. ఈ విధముగా ఒక మంచి అవకాశమును జారవిడచినారు.

కాంగ్రెసుపక్ష ప్రతినిధిగా రాష్ట్రపతి అజాద్‌ను మొదటనే ఆహ్వానించకపోవుటవల్లనూ, నాయకుల నాహ్వానించుటలో నియమబద్ధులై ప్రవర్తించకపోవుటవల్లనూ సిమ్లాసభ సమావేశము జరుగునా యనే సందేహములకు తావు ఏర్పడినది.

ప్రముఖ రాజకీయ పక్షముల నాయకులుగా గాంధీ-జిన్నాగార్లను ఆహ్వానించినారట. తరువాత క్షేత్రశాసనసభలలోని కాంగ్రెసు, ముస్లిలీగ్ పార్టీనాయకులను, సేనలిస్టు, యూనియనిస్ట్ పార్టీనాయకులను ఆహ్వానించినారట. భారత అసెంబ్లీలోని కాంగ్రెసుపార్టీకి నాయకుడు భూలాభాయ్ దేశాయి. ముస్లిం లీగ్ పార్టీ నాయకుడు జిన్నా. కాని వేవెల్ లీగు పార్టీ ఉపనాయకుడు నవాబ్‌జాదా లియాఖత్ అలీఖాన్‌ను ఆహ్వానించినారు. పార్టీనాయకులే సిమ్లా సభలో పాల్గొనుటకు ఆహ్వానితులైన పక్షి పార్టీ ఉపనాయకులు నవాబ్‌జాదాలియాఖత్ అలీఖాన్ మరు సిమ్లా సభలో [illegible] ఉపనాయకుని ఆహ్వానించి [illegible] ఆహ్వానించుటలేదు. కాని [illegible] ప్రతినిధుల [illegible]

నించుటలో కనుబరచిన ఈ అసాధారణ శ్రద్ధ కాంగ్రెసు తరఫున ఎవరిని ఆహ్వానింపవలెననే విషయమును తెలుసుకొనుటలో చూపలేకపోయినారా అని మాత్రమే అడుగుతూ ఉన్నాము.

కాంగ్రెసు తరఫున ప్రాతినిధ్యము వహించుటకు వారి పేరున తమ తరఫున ఏ నిర్ణయము చేయవలసిన కార్యాధికారమేనని అసందిగ్ధముగా ప్రకటించుచున్నాము. గత సంవత్సరము జిన్నాగారితో సంప్రతింపులు జరిపినప్పుడున్నూ ఈ విషయమును స్పష్టము చేసి యుండిరి. రాజప్రతినిధి "సంకల్పశుద్ధి"ని, ఋజువర్తనమును, శంకించుట సమంజసము కానప్పటికీ వారి ప్రవర్తనలో ఆ సదుద్దేశ్యములు ప్రతిబింబించనందున తప్పడము లేదు.

ఆఖరి క్షణంలో అయినా అజాద్‌ను ఆహ్వానించుట అవసరమని గుర్తించి తదనుగుణంగా ప్రవర్తించినందుకు లార్డ్ వేవెలును అభినందించవలసిందే. మున్ముందుకూడా ఇదే విధముగా ప్రవర్తించి సద్భావముతో మొగిన సిమ్లాసమావేశము ఫలప్రదముకాకపోదు.

రాజప్రతినిధి కాంగ్రెసు ప్రతినిధిగా ఆదిలోనే అజాద్‌ను ఆహ్వానించియుండిన ఈ సమస్య ఇంత క్లిష్టమైయుండెడిది కాదు. తన ప్రసంగములో "సవర్ణ హిందువులని" ప్రయోగించుటా, కాంగ్రెసు తరఫున అజాద్‌ను ఆహ్వానింపక పోవుటవల్ల- రాజప్రతినిధి తనకు ఎట్టి దురుద్దేశ్యమూ లేదని గాంధీజీకి విన్నవించినా—ప్రస్తుతమున్న స్థితిలో కాంగ్రెసు సిమ్లా సభలో పాల్గొనుట సందేహాస్పదమైనది.

క్రిప్స్ 1942 లో 'హిందుప్రెస్' అని ప్రయోగించి, అజాద్ ఆక్షేపించగా క్షమాపణ వేడుకొంటానని తన మనస్సులో ఉన్నది "హిందుస్థాన్ టైమ్స్" మొదలైన పత్రికలని చెప్పినారు. ఆ నాటి క్రిప్స్ సమాధానం ఎంత సమర్థనీయముగా నున్నదో నేటి వేవెలు సమాధానమూ అంత సవ్యంగానూ, సమర్థనీయంగానూ ఉన్నది!

రాజప్రతినిధి కేవలము జిన్నాగారిని సంతృప్తిపరచ నతెసనే ఉద్దేశముతో ఇలా సంకుచితముగా ప్రవర్తించవలసివచ్చియుండును. జిన్నాగారు ఆదినుంచి కాంగ్రెసు సవర్ణ హిందువులసంస్థగాసిద్ధాంతం చేయనెసెనని ప్రయత్నించుచుండిరి. ఆ పరతుబూనిన కాని తాము కాంగ్రెసుతో సంభాషణలు జరుపమని తరచు ప్రకటించుచూ వచ్చిరి. కాని కాంగ్రెసు ఆ స్థితిని ఎన్నడూ అంగీకరించలేదు. ఇంకముందు అంగీకరించదు. వేవెలు ఆహ్వానములను అంగీకరించి కాంగ్రెసువారు సిమ్లా సమావేశములో పాల్గొన్న సందర్భమున ఆలాంటి స్థితిని అంగీకరించి నట్లవుతుంది, కనుకనే సర్దార్ పటేలు సవర్ణ హిందువుల తరఫునే అయితే కాంగ్రెసువారు సిమ్లాసభలో పాల్గొనడమనేదే బహుశా చర్చితముగా చెప్పుదురు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రకటన సూచనపెక్కుటయినా రాజప్రతినిధి తన ధోరణిని మార్చుకొని ఈ దర్శనవిషయ తాత్పర్యమును విరమించుకొందురా?

కాంగ్రెసును సవర్ణ హిందూసంస్థగా నిర్ధారణ చేయుటకు, అవిధముగా హిందూమహాసభకు ప్రాతినిధ్యము లేకుండా చేయుటకు వేవెల్ అనుసరించిన విధానమువల్ల ప్రతిష్టంభనాపరిష్కారము సుకరము కాజాలదు. సిమ్లా సమావేశము జరుగుటకు తా నడ్డగించిన వాతావరణ ఏర్పడినట్లుగాదు.

కాంగ్రెసు ఎప్పటికీ జాతీయ సంస్థగానే వ్యవహరించగలదు. 1934-వ సం॥ లో కేంద్రశాసన సభకు జరిగిన ఎన్నికలలో ఫ్లోర్ జనరల్ నియోజకవర్గానికి ఆసఫ్ అలీని అభ్యర్థిగా నియమించి విజయమును పొంది తన జాతీయతత్వమును ఋజువు చేసుకొనినది. రాష్ట్రశాసన సభలకు 1937 లో జరిగిన ఎన్నికలలో నిమ్నజాతి నియోజకవర్గములలో కాంగ్రెసు తన అభ్యర్థుల నిలబెట్టి విజయమును సాధించి కాంగ్రెసుకు అవర్ణ సవర్ణ హిందూభేదము లేదని ఋజువుచేసినది. తిరిగి రేపు రాజప్రతినిధి కార్యవర్గమునకు సభ్యుల సూచించవలసినా అదే ధోరణిలో ప్రవర్తించునటకు సందేహములేదు.

మహమ్మదీయుల తరఫున ఇరవుర్ని, హిందువుల తరఫున ఇరవుర్ని, అల్పసంఖ్యాకవర్గాల తరఫున ఒకర్ని సూచించవచ్చును. అలాగాక కాంగ్రెసు 'సవర్ణ హిందువులనే సూచించవలె' నని వేవెల్ పట్టుబట్టిన ఇంత శ్రమ వృథా కాగలదు. మరో విధంగా కాంగ్రెసు ప్రవర్తిస్తుందని ఆశించడం కాని, ప్రవర్తించాలని కోరడం కాని సబబు కాదు.

గాంధీజీ సూచించినట్లు "సమావేశమును సరియైన రాజకీయధోరణిలో మేళవించిన మెడలనూ, చీలికలు, విభేదాలూ కల్పించే ధోరణి లేనిమెడలనూ ఈ సమావేశము సార్థకము కాగలదు." సమావేశములో పాల్గొనువారందరూ గాంధీజీ హితవును పాలించి భారతస్వాతంత్ర్యమే లక్ష్యంగా పెట్టుకొని ఏ ప్రజాసంఘముల తరఫున పాల్గొంటున్నారో ఆ ప్రజాసంఘములకు సరియైన ప్రతినిధులుగా వ్యవహరించితే వ్యవహారం అంతా సవ్యంగానే పరిష్కారమై తీరగలదు.

'కాపలసింది సభ్యత్వాలూ మంత్రిత్వాలూ కావు'

ఆచార్య కృపాలనీ ప్రకటన

పటాన్, జూన్, 17: 'వైస్రాయ్ రాజకీయ ఖైదీల నందరినీ విడుదలచేసి ఉండవలసింది. అట్లా చేసినట్లయితే ఆయన ప్రకటనకు మరింత అనుకూల వాతావరణం ఏర్పడేది' అని ఆచార్య కృపాలనీ ఇక్కడి ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ అన్నాడు.

ఏమైనప్పటికీ వైస్రాయ్ ప్రతిపాదనలలో స్వాతంత్ర్యం విషయమై ఏమున్నా ఉన్నదా అని కాంగ్రెసు పరిశీలించబోతున్నారనీ, కాంగ్రెసు వారికి కావలసినది సభ్యత్వాలూ, మంత్రిత్వాలూ కావనీ, భారతదేశం స్వాతంత్ర్యం అదే వరకూ తాము విడుదల కావలసి అహ్మద్‌నగర్‌లో ఉండడం కాంగ్రెసువారు కోరుకొన్నారనీ ఆయన అన్నాడు.

గడచిన మూడు సంవత్సరాలలో ప్రజలు పడినబాధలు తలచుకొంటే తమ విడుదల అయినందుకు తరుకు సంతోషం కలగడం లేదనీ, మహాదేవ దేశాయ్‌లాంటి దేశభక్తులనేకులు జైళ్లలోనే రమవులు చాలించారనీ, అనేక సంపదలు కూలిపోయాయనీ, బెంగాల్ అర్ధ మానవులనీ ఆయన అన్నాడు. నిర్మాణ కార్యక్రమంలోని సాంఘిక అంశాలను గురించి నొక్కివక్కాణించాడు. అహ్మద్‌నగర్‌నుంచి తాను కరాచికి మార్చబడినప్పుడు, కరాచీజైలులోనూ తన అనుభవాలూకూడా ఆయన సభ్యులకు తెలిపాడు.

బర్మాలో జపాన్ సేనల ఉపసంహారం

తూర్పు దిశగా పోతున్నవి

క్యాండీ, జూన్ 17: జపానువారు బర్మాలోంచి తమసేనలను వెల్లవెల్లగా ఉపసంహరించే పద్ధతిని అనుసరిస్తూనే ఉన్నారని ఏ. పి. సి. యుద్ధవిలేఖరి నరేంద్ర నీలి వ్రాస్తున్నారు.

మ్యారంగుమీదుగా రంగూను జపానుమూలాలపై యుద్ధ ఉత్తరాన మాండలే రంగూను శ్రేణిని దాటుటకు యత్నిస్తున్నవి. ఈ శత్రుబలాలకు పట్టయిలు లేకపోవడంవల్ల తూర్పువైపు పారిపోటానికి అవి చాలారోజుల నుంచి ప్రయత్నిస్తున్నవి. వాటి ప్రముఖ్య విధానమునట్టే అయినే వాటి గతి నుద్దతిమీ కానిలను.

పెగూ ప్రాంతంలో గత వారమంతా తీవ్ర సంఘర్షణలేమీ జరుగలేదు. తూర్పు దిశకు తప్పించుకో పోవాలనే ఆతురతలో జపానువారు మిత్రబలాలను ఎదుర్కొనానికి కూడా సిద్ధపడుతున్నారు.

కాలా అనే స్థలం మిత్రస్వాధీనమైనదనువాత ఆ ప్రాంతంనుంచిజపాను బలాలు తొందరగా తిరోగమించుచున్నవి. జపానువారు తమ పదాయన యుద్ధమును కాపాడుకొనేందుకు సూత్రం దీక్షతో పోరాడుచున్నారు.

ప్రోమ్ కూడ్పుకు 21 మైళ్ల దూరంలో ఒక శత్రుస్థావరంమీద మనసైనికులు దెబ్బ తీశారని శత్రువుకు అక్కడ విశేషనష్టం కలిగినదని నేటి ప్రకటన తెలిపింది. పెగూ యీశాన్యంలో పలు గ్రామాలు శత్రు రహితమై యుండినట్లు మన సూపరిండెంటు కనుగొన్నవి.

జనరలు సుల్టాన్ ఉద్యోగ విరమణ

ఇండియా బర్మా రంగాలలోని అమెరికన్ సేనల సేనానిగా నుండి లెఫ్ జనరల్ సుల్టాన్ ఆ ఉద్యోగంనుంచి అమెరికాలో యేకో వేరే ముఖ్య ఉద్యోగాన్ని స్వీకరిస్తానని ఒక ప్రకటన తెలుపుచున్నది. ఆయనబదులు లెఫ్ జనరల్ రేమాండ్ ఏకిలర్ ఇండియా బర్మాలలో అమెరికన్ సర్వసేనానిగా నుంటాడు. (అ. ప్రె.)

లూజాన్‌లో మిత్ర పురోగమనం

జపాన్ దీవులపై విమాన దాడులు

మణిలా, జూన్ 18: అమెరికన్ సేనలు లూజాన్‌లో కగాయాన్ లోయ యందు ఉత్తరదిశగా 18 మైళ్లు ముందుకు వెళ్లి కగాయాన్ అనే పట్నానికి రెండు మైళ్లు చేరువలో నున్నవి.

మిండానావోలో శత్రుక్షేమం నిమ్నలక్ష్యం సాగుతోంది.

కైఖూపై బాంబులు

జపానుదీవులను పోలాన్‌షూ కైఖూలలో గల పారిశ్రామిక లక్ష్యాలను మరియూ నాదీవులనుంచి బయల్దేరిన అనేక అమెరికన్ గాలికోటు విమానాలు బాంబుచేశాయని ఒకప్రకటన తెలుపుచున్నది. మిత్ర విమానాలు బాంబుచేసిన స్థలాల పేర్లను ఆ ప్రకటన తెలుపలేదు.

నైకూపై దాడి

జపాను నడిగడ్డకు 25 మైళ్లలో నున్న ఒకానొకా దీవి యందలి జపాను బలాలను చిరి రక్షణ ప్రాంతంలో మనవారు నొక్కివేయుచు కాకుండా 7 నూరు 200 మైళ్లకంటె సమీపంలో నుండి నైకూ ద్వీపానికి యందలి రేవులను కూడా విమానదాడులు కూలాన చేయుచున్నారని అమెరికన్ సమిట్టు ప్రకటన తెలుపుచున్నది. విమాన స్థావరాలు బారకాసులు లెక్కలేని స్టేషనులు రేవు పట్టణములు మిత్ర వారికా చాలుగ విమానాలు యిరవై రకాల విమానాలు [illegible] నుంచి [illegible] యినవి.

'అందరినీ వదలాలి'

కొండావెంకటప్పయ్యగారి అభిప్రాయం

గుంటూరు, జూన్ 16: దేశభక్త కొండావెంకటప్పయ్య పంతులుగారు ఇల్లా ప్రకటిస్తున్నారు:

కాంగ్రెసు వర్కింగ్ కమిటీవారు కార్యనిర్వహణకి వచ్చేదాకా సిమ్లా వేవెల్ ప్రతిపాదనలపై ఏమీ వ్యాఖ్యానించ అవసరం లేదు. వర్కింగ్ కమిటీ మెంబర్లను ప్రభుత్వంవారు వదిలి పెట్టినందువల్ల మనకు కొంత తికమక తీరినట్లయినా, 1942 అల్లరుల సందర్భంలో అరెస్టు అయిన వారందర్నీ వదలకపోవటంవల్ల త్రివిధ ప్రభుత్వాలూ దుమ్ము వారలేదని తేలిపోయింది. వేవెల్ ప్రతిపాదనలు అనుకూల వాతావరణంలో చర్చించడానికి మిగతా బందీలందరికీ వదలడం అవసరం. (వ్య. వి.)

గాంధీ-వైస్రాయి సమావేశసన్నాహాలు

కాంగ్రెస్ నాయకులతో చర్చలు

('ఆంధ్రపత్రిక' విలేఖరి)

పూనా, జూన్ 16: సిమ్లాసభను వచ్చే కొంతకాలం వాయిదా వేయవలెనని జిన్నా కోరినట్లు. వైస్రాయి అందుకు అంగీకరించలేదు. అందువల్ల కాంగ్రెసు ప్రముఖులు సిమ్లా సభకు తయారైపోవుటకు సన్నాహములన్నీ వేగంగా చేసికొనుచున్నారు.

నిన్న అకస్మాత్తుగా గాంధీజీ పుణకు కాలవ్యవధి కావలెనని కోరినారు. కాలవ్యవధి కావలెనని, వర్కింగ్ కమిటీకు సంబంధించిన కొన్ని అంశములను మార్చిలు ప్రస్తావిస్తూ వైస్రాయికి వ్రాసియున్నారు.

అధికారరీత్యా వైస్రాయి వచ్చినంతనే తనకు సందేశం పంపేనే గాని వైస్రాయి సూచనల గూర్చి చర్చించుటకై వర్కింగ్ కమిటీ సభకు సమావేశ పరచవలసినదిగా కోరుగారు అన్నారు. కాని వర్కింగు కమిటీని జరూరుగా సమావేశ పరచవలసినదిగా కోరుచు మహాత్ముడు ఆలస్యగారికి లేఖ వ్రాసినట్లు వినబడుచున్నది.

గాంధీమహాత్ముని సలహా సహాయంతో ఏదైనా చిక్కులుంటే వాటిని తొలగించుటకొరకై వైస్రాయి కుతూహలంతో ఉన్నాడు.

సిమ్లాసభను వాయిదా వేయడం కాంగ్రెసుకు అయిష్టమయిన విషయం కాదు. ఇంగ్లండులో బ్రిటిషుపార్లమెంటు ఎన్నికల కార్యక్రమానికి అనుగుణంగా సిమ్లాసభ కార్యకలాపం అంతా ఏర్పాటు చేయబడినదని చాలామంది అభిప్రాయం. ఇండియా సమస్యను పరిష్కరించుటకు పూనుకోవడమైనదని ప్రకటించి పార్లమెంటు ఎన్నికలలో నెగ్గి లేబరు పక్షం కలిగిన లేబరు ప్రభుత్వం ఏర్పడినట్లయితే సిమ్లాసభ ఉద్దేశంగాని, భారతదేశనాయకులు నిదానంగా అన్నిఅంశములు చర్చించుకొని తీర్మానించుట కావకాశ మొసంగవలెననే ఉద్దేశం కన్పించుటలేదు. కాంగ్రెసు వర్కింగుకమిటీ గత 3 సం॥ల నుండి సమావేశం కాలేదు. అందువల్ల చాలా ముఖ్యమైన విషయాలు అనేకం చర్చించవలసినవి ఉంటాయి. అదిన్నీగాక కొత్తగా విడుదలయిన జయం కలిగేటట్లు కోహిన మివ్వడమే యీ సిమ్లాసభ ఉద్దేశంగాని, భారతదేశనాయకులు నిదానంగా అన్నిఅంశములు చర్చించుకొని తీర్మానించుట కావకాశ మొసంగవలెననే ఉద్దేశం కాదు. వర్కింగుకమిటీ సభ్యులకూడా మానవమాత్రులే. కనుక, ఒకసారి వారి యిళ్లకువెళ్లి వారి భార్యాబిడ్డలను చూచుకొనికొద్దిరోజులు గడపి అటుపిమ్మట తిరిగి తమ కార్యభారమునకు పూనుకోగలరు. ఈ సంగతి కూడా వైస్రాయి కొంచెం గ్రహించాలి.

వల్లభాయిపటేలుగారు, శంకర్రావు దేవుగారు, గాంధీగార్లు కలిసి కొంతవరకు చర్చించారు. పెశాలోని వివిధపక్షుల అభిప్రాయములు ఏకీభవించగా వల్లకి అవుతుందో గమనించి మాట్లాడవలసియున్నదని వారు ముగ్గురు నిర్ణయించారు. వేవెల్ సూచనలను నిందించి నిరాకరించలేదని ప్రోత్సహించదలుచుకోలేరు. ఆ కొత్తసూచనల మూలంగా అంతా సవ్యంగా పరిష్కారమైనదని ఉత్సాహంతోకూడా ఉండకూడదు.

భూలాభాయి - లియాకతాలీ ఒడంబడికలో ఏమున్నది?

గాంధీజీ తాను కాంగ్రెసు తరఫున ప్రతినిధిగా సిమ్లాసభకు రావాలనని వైస్రాయికి వ్రాసియున్నాడు. కాంగ్రెసు తరఫున వచ్చి మాటలాడుటకు అన్ని రాష్ట్రాలవాడు కాంగ్రెసు ప్రెసిడెంటు ఒక్కడే అని వ్రాసియున్నాడు. కాని వైస్రాయి అబుల్ కలాం ఆజాదుగారికి ఆహ్వానం పంపించియుండలేదు. ఇప్పుడు వైస్రాయి ఒకవేళ ఆజాదుగారికి ఆహ్వానం పంపించినప్పటికీ, కాంగ్రెసు తరఫు ప్రతినిధిగా మీరే వస్తే మాటలాడవచ్చునని మహాత్మునకే ఆజాదుగారు అధికారమిచ్చినట్లు. ఇట్టి యీ పరిస్థితుల నుద్దేశించి అనవసరమని భావించే యిచ్చట ఆజాదుగారు ఆ ప్రకారంగా గాంధీమహాత్ముని ఒక్కనినే కాంగ్రెసు ప్రతినిధిగా నియమించవచ్చును.

రాష్ట్రీయ గవర్నరులతో వేవెలు సంప్రతించి ఇరువురు రాష్ట్రీయులలోని 93 సభ్యులు అమలుజరుపుట నిలిపివేసి కాంగ్రెసు మంత్రులను తిరిగి రప్పించగలరు. రాష్ట్రీయ గవర్నరులు అందుకు సుముఖులుగానే ఉన్నారు. లండనులోని లేబరుపక్షం కూడా యీ కొత్త ఏర్పాటులను వీలైనంత త్వరలో చేయవలసినదని కోరుచున్నారు. దీన్నిగూరి మరి కొంత తర్జనభర్జనలు వేవెలువద్దకు వెళ్లి మాట్లాడవలసియున్నారు. దీన్నిగూరికి కొన్ని యిబ్బందులు ఉన్నమాట వాస్తవమే. సిమ్లాసభను వాయిదా వేయడంవల్ల లాభమే గాని నష్టంలేదు. ముస్లిం లీగులోని వారికి చాలాసంతోషకరమైన అవలంబించెడి ధోరణి కూడా కలదు. పుట్టుగోంకి, జిన్నాగారు ప్రతి విషయానికి మొండి పట్టుదలగా ఘర్షించి ఎదురుదెబ్బకూ ఉన్నారని వారికి కోపగ్రహం గా ఉంది.

భూలాభాయి-లియాకతాలీ ఖానుగార్లు కలిసి ఒకవేళ ఒడంబడికపట్టి మరుతు పద్ధతులేగో వాటిని పెట్టి కెడితే ప్రకటిస్తే మంచిదనే అభిప్రాయం చాలామందికి కలిగింది. వేవెలువేసిన సూచనలయందు భూలాభాయి-లియాకతాలీగార్ల సంకల్పములు యంతవరకు యీ రీతిగా మారినవో తెలియదు.

క్రిప్సుసూచనల విషయంలో కాంగ్రెసు ప్రముఖులు ఏవిధంగా శ్రద్ధగా పరిశీలించి అవి సవ్యంగా లేవని తిరస్కరించినదీ ఏ విధంగా నిరాకరించినదీ అదే విధంగా వేవెలు సూచనలను గూర్చికూడా కాంగ్రెసు నాయకులు శ్రద్ధగా పరిశీలించి అంగీకరిస్తే అంగీకరిస్తారు. వైస్రాయి కార్యవర్గ సభ్యులను అందరిని భారతీయులనుగానే నియమించినంతమాత్రమున చాలదు. వైస్రాయి దేశంలో ఉండేటప్పుడు ఆ విధంగా నియమించినట్లయితే వైస్రాయి ఎందువరకు సఫలీకృతుడు కావాలి. ముస్లిం లీగు కాంగ్రెసు వర్గమున్న ఏకమై బ్రిటిషు వారి పక్షమండి రాబట్టదగిన లాభాలు రాబట్టగలదు. కాబట్టి సిమ్లా సభలో వీలీకలు విభేదములు ఏర్పడినంతగా మాట్లాడిన బాగుండు. ముస్లింలీగువారు ఏకమై వారికి వ్యతిరేకంగా నుండి నేడు సమావేశంగాని ఊరిమి తాలూకు నిష్ఫలమయి వలసి లేదు.

పట్టాభిగారి స్వగృహ ప్రవేశం

ఇల్లుచేరిన రాత్రే అల్లునిమరణం

బందరు, జూన్ 18: కాంగ్రెస్ కార్యసంఘ సభ్యులు డాక్టరు భోగరాజు పట్టాభిసీతారామయ్యగారు ఈ మధ్యాహ్నం 12 గంటల నుంచి కారులో వచ్చి స్వగృహం చేరారు.

1942 ఆగస్టు 8 న బొంబాయి కాంగ్రెస సభలకుగాను డాక్టరు గారు వెళ్లారు. ఆ వెళ్లటమే ఇప్పుడు తిరిగివచ్చటం. మళ్ళీ సరిగ్గా 1052 రోజులకు బందరు పురవాసులకు వారి దర్శనభాగ్యం కలిగినది.

వారు మధ్యాంతరగా బెజవాడ-బందరు దారిపొడవునా అనేక గ్రామాలవద్ద ప్రజలు వారిని సత్కరించారు.

బందరు పౌరులు సంఘాలు సంఘాలుగా వచ్చి డాక్టరుగారిని దర్శించి వెళ్లారు.

గాంధీజీ తంతి

కాంగ్రెసు కార్యసంఘసభ గురువారం నాడు బొంబాయిలో జరుగుతుందని నిన్న పట్టాభిగారు ఎప్పుడువచ్చేది తెలుపవలసిందని నిన్న గాంధీమహాత్ముడు తంతిసంపారు.

విషాదవార్త

డాక్టరు పట్టాభిగారి అల్లుడు శ్రీ పెల్లూరి రామారావుగారు నిన్నరాత్రి, పట్టాభిగారు ఇల్లు చేరిన రాత్రి కాలం చేశారు. మిత్రులు పలువురు వచ్చి డాక్టరుగారిని పరామర్శ చేసి పోతున్నారు.

శ్రీ రామారావుగారు హిందుస్థాన్ ఎ. కే. యల్. ఇన్‌ష్యూరెన్స్ కంపెనీ జనరల్ మేనేజరుగా కంపెనీ స్థాపనలో అయిదారు మొదలూ ఉంటూ వచ్చారు. ఇటీవల కొంతకాలం నుంచీ జబ్బుపడి ఉన్నారు. వీరికి ఇద్దరు కుమారులు. ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. పట్టాభిగారికి ఒక్కతే కూతురు.

పట్టాభిగారికి ఆంధ్ర పత్రిక సత్కారం

మద్రాస్, జూన్ 17: నిన్న సాయంత్రం 6-10 కి కాంగ్రెసు కార్యసంఘ సభ్యులు డాక్టరు భోగరాజు పట్టాభిసీతారామయ్యగారికి ఆంధ్రపత్రికవారు అల్పాహారవిందుచేశారు. ఏ. ఐ. సి. సి. మెంబరు తెన్నేటి విశ్వనాథంగారు, మద్రాస్ కాంగ్రెస్ ఎసెంబ్లీ అధ్యక్షుడు సుంటూరి నరసింహారావుగారు, శ్రీ మోహన్లాల్ మెహతా దంపతులు, శ్రీ బి. యస్. శర్మ మున్నగువారు ఆహూతులై వచ్చారు. పత్రిక తరఫున శ్రీ పండితారాధ్యుల నాగేశ్వరరావుగారు డాక్టరుగారిని పుష్పమాలాలంకృతులను చేశారు. అల్పాహారానంతరం పట్టాభిగారు బెజవాడ ప్రయాణమై సికింద్రాబాదు సెంట్రల్ స్టేషన్‌కు వెళ్లారు.

ఆంధ్రప్రజల సత్కారం

తెనాలి, జూన్ 17. కాంగ్రెస్ కార్యసంఘ సభ్యుడు డాక్టరు భో. పట్టాభిసీతారామయ్యగారు పూరీ ఎక్స్‌ప్రెసులో బెజవాడ వెడుతూ ఉండగా ఈ ఉదయం కాంగ్రెసువారు ప్రజలు తండోపతండాలుగా వచ్చి ప్లాట్‌ఫారంమీదకు రైలు రాగానే జయజయధ్వానాలుచేస్తూ డాక్టరుగారిని పుష్పమాలాలంకృతులనుచేసి సత్కరించారు.

వారితోటి తెన్నేటిపల్లంనుంచి ప్రయాణంచేసిన రాష్ట్రకాంగ్రెసు ఎసెంబ్లీ అధ్యక్షుడు కట్టూరి చంద్రమౌళిగారు ఇక్కడ దిగిపోయినారు. రాయవేలూరునుంచి అరకిలోమీటరు మంగళం పంకట్రామన్, చావలి సూర్యనారాయణగార్లు డాక్టరుగారితో బెజవాడ వెళ్లారు.

ఇంకా హెచ్చు అధికారం ఇస్తే ప్రమాదం

ఇండియా కార్యదర్శి అమెరీగారి ప్రకటన

లండన్, జూన్ 15: బ్రిటిషు సామ్రాజ్యదేశాల పత్రికా ప్రతినిధుల దేశాలను అమెరికను పత్రికా ప్రతినిధుల దేశాలను ఇంకేమీ కార్యవర్గాన్ని అవి గానుట్టు దుతగా ఇలా అన్నారు.

ఇప్పుడు ఇరతీయులకు సంచిపబడిన పదవులు పద్ధతులు ఇంగ్లండులోని అన్ని పార్టీలవారు కలిసి మిశ్రమ మంత్రివర్గ మన్నప్పుడు ఆ మిశ్రమ మంత్రివర్గం అంగీకరించినట్టివే ప్రస్తుతం బ్రిటిషు ప్రభుత్వం నెలకొనినదకు అధికార స్వాతంత్ర్యమును భారతీయుల కివ్వ కిలునుగో అంతవరకు యివ్వబడినది. ఇంతకంటే ఎక్కువ అధికారం కాకపోతే యీ సమయంలో యిస్తే భారతదేశంలో అంతః కలహములు పుట్టగలవు. ఈ కలహాలువల్ల భారతదేశపు రోగివృద్ధికి భంగ మేర్పడును.

వైస్రాయికి మాత్రం వీటిలో అధికారం ఉంచబడినది. ఈ వీటిలో అధికారము వైస్రాయి భారతదేశ క్షేమమునే ఆలోచించి ప్రయోగిస్తాడు. కాని, ఇంగ్లండుయొక్క లాభం కోసం ప్రయోగించడు. కొన్ని అల్పసంఖ్యాక సంఘములకు అన్యాయం జరుగకుండా కనిపెట్టి రక్షించుటకై వైస్రాయికి వీటిలో అధికారం ఉండాలి.

ఇంగ్లాండుయొక్క క్షేమ లాభములు ఇండియాలో కనిపెట్టి చూచుటకై ఇతర అధినివేశాలలో ఉన్నట్లుగా బ్రిటిషు హైకమీషనరును ఇండియాలో నియమించవలసినదని మనము. అదిన్నీగాక వైస్రాయికి వీటిలో అధికారం యీ తాత్కాలిక ప్రభుత్వవర్గము ఉన్నంతవరకే ఉంటుంది. భారతదేశాని కంతటికీ వర్తించెడి ఒక రాజ్యాంగ విధానం ఏర్పడేవరకు గాని. అట్టిది స్వాధీనకాకపోతే, విభాగింపబడిన భారతదేశానికి వర్తించెడి వేర్వేరు రాజ్యాంగవిధానములు గాని ఏర్పడేవరకు వైస్రాయికి యీవీటిలో అధికారం ఉంటుంది. నేను ఇండియా కార్యదర్శిగా ఉన్న యీ 5 ఏండ్లలోనూ వైస్రాయి కార్యవర్గ సభవారి నిర్ణయములను త్రోసివేస్తూ వీటిలో అధికారమును చలాయించుట సంభవించలేదు.

ఇండియాలోని "వైర్సు ఆఫ్ ఇండియా" పత్రిక యీ క్రొత్త సూచనలను హర్షించి ఇండియాకు అధినివేశ ప్రతిపత్తి స్వయంపరిపాలనా సిద్ధించినట్లే అన్నది.

ఈ క్రొత్త ఏర్పాట్లవల్ల ఇండియాలోని వివిధ పక్షములకు సాహచర్యము వృద్ధియై భవిష్యద్భారత రాజ్యాంగ విధానమును నిర్ణయించుటకు అన్నిపార్టీలవారు ఏకముఖంగా ప్రయత్నించగలరు. మోహన్‌దాస్ కరమచంద్ వంటి వ్యక్తి యీ సమయంలో భారతదేశమునకు వైస్రాయిగా ఉండి చిక్కులను తొలగించుచుండుట భారతీయుల అదృష్టమే అని చెప్పవలెను.

లీగ్ ప్రాతికూల్యం?

(1-వ పేజీ తరువాయి)

పట్టాలు ఏర్పడినే మతసామ్య భావాలు సడలుటకు కావచ్చునని కొందరు ఆశించారు. హింసూమహాసభ తదితర పక్షాల ప్రమేయమే లేదు.

కాంగ్రెస్ కేవలం హిందూసంస్థగా తేల్చివేశారు. జిన్నా జీవనకూడా ప్రభుత్వం ఆమోదిస్తే, కాంగ్రెస్ స్థితి ఇదేనని యాధికారికా?

కార్యవర్గంలో ముస్లింస్థానాలను ప్రత్యేక నియోజకవర్గాల సూత్రాన్ని బట్టి నింపే పద్ధతికి అంగీకరించినట్లయితే, పెద్దాళ్లు తిరగసులవారు, సిక్కులు కార్యవర్గంలో తమ ప్రతినిధులను సైరం నామినేట్ చేసుకుంటారు. ఆ పరిస్థితిలో కాంగ్రెసు తరఫున ప్రభుత్వం సవర్ణహిందువుల పేర్లనే నామినేట్ చేయవలసిందని కోరుకుంది. భూలాభాయి దేశాయిగారు ఈ ఆటంకాన్ని ఎలా అధిగమించగలరో బోధపడలేదు.

విభిన్న శాఖల విభజన మరొక ఆటంకం కావచ్చు. 1940 లో లార్డు లిన్లిత్‌గో సిమ్లాలమధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలు శాఖావిభజన గొడవను కొంతవరకు పరిష్కరించగలుగుతున్నవి. ముస్లిములకు ఏయేశాఖలు ఇచ్చేదీ ముందు జెప్పవలసిందని మన్నా కోరవచ్చు. కాంగ్రెసు ఈ కొత్త కార్యవర్గంలో చేరడానికి ఇష్టపడుతుందా అన్న ప్రశ్నకూడా వస్తున్నది. కాంగ్రెసు చేరితే, అది జాతీయసంస్థ అనేదానికి పోతుంది. కాంగ

వేలం నోటీసు

కృష్ణాజిల్లా గన్నవరం తాలూకా అప్పనవుంట గ్రామంలో మీర్జాపురం యెస్టేటుకు చెందిన కృష్ణకాలువ ఆయకట్టు పల్లం యం 54-66 ట్లు నిడుమద్రు యెస్టేటుకు చెందిన ఆయకట్టు పల్లం యం 71-29 ట్ల భూములను 21-6-1945 తేదీన నూజివీడు డై-ట్రిక్ట్ సబ్ కు చదిమాపనుంచి పెరికినుంజర్ల నాలో చేయుచున్న సత్రంద్ద ఉదయం 8 గంటలు మొదలు బహిరంగముగా వేలం వేయుంచబడును. గనుక కొనదలచినవారు వచ్చి పాట పాడుకొనవచ్చును.

మానేజరు, మీర్జాపురం నిడుమద్రు యస్టేట్సు, నూజివీడు.

కావలెను

విశాఖపట్టణం మునిసిపాలిటి

ఇండియన్ మెడికల్ సెంట్రల్ బోర్డు

"ఏ" తరగతిక్రింద రిజిస్టరు కాబడి, అర్హతగలిగిన యిండియన్ మెడికల్ ప్రాక్టీషనరులనుండి, మునిసిపల్ ఆయుర్వేదిక్ డిస్పెన్సరీలో ఫిజిషియన్‌గా పనిచేయుటకు 25-6-45 వరకు నిర్ణీతమైన ఫారములో దరఖాస్తులు కోరబడుచున్నవి. జీతము స్కేలు 40-3/2-70 మరియు మంజూరు చేయబడిన రేటుతో హెచ్చుతగ్గుల అలవెన్సును. ప్రతి దరఖాస్తుతో రు 2/- లు రుసుము నెల్లించవలెను.

(సం) పి. ఎస్. వాసుదేవన్,
మునిసిపల్ కమీషనరు, విశాఖపట్టణం

నోటీసు

గంజాంజిల్లా కల్లికోట ఆతగడా జమీదారీలో యుండుకున్న కెల్లికొక్క. మషిడిగిరిజలు, సింహరగుండ, తేనె వగైరా వనజాతోత్పన్నవ్యవసాయం పుచ్చుకొనుటకు సర్వస్వాతంత్ర్యపు హక్కు (Monopoly) బహిరంగవేలము 29-6-45 తారీఖున కల్లికోటలో దివాను ఆధిపత్యంక్రింద జరుగును. నుత్తదారులు ఇప్పటికి హాజరుఅయి 50 రూపాయిలు ధరావత్తు యిచ్చి వేలము పాటపచ్చును. ఏగుత్తదారుని పాటఖాయపడునో వారు గుత్తధనంలో చతుర్థాంశం 15 దినములలో చెల్లించవలెను. అట్లు చెల్లించనియెడల ధరావత్తు రూ 50/- జప్తుచేయబడును. విశేషాంశములు తెలియగోరువారు ఈక్రిందిచిరునామాకు వ్రాసిన తెలియగలరు.

(Sd) J. M Patnaik, Dewan,
Khallikote Atagada & Biridi,
P. O. Khallikote (Dt. Ganjam

నజరును
యేరుకొన్నట్టుగా
నగలవర్తకుని
గూడ యెన్నుకొనుడు

సైజులో తప్పితే, దినిలో అనుభవం లేని వారికి చాల నజరులు ఒకేసారి దిగా వుంటవి. అయితే, వాటి ఖరీదుల్లో చాలా తేడావుంటుంది. ఈ కంపెనీ చిరకాల అనుభవము, విచక్షణా మీరు కొనే నజరు యొక్క విలువకు గ్యారంటీగా వుండగలదు. మీరు, కోడకోటానికి యిచట నాగ్రహైన నజరుల నగలు అనేకరకములలో చాలగలవు.

బాపాలాల్
పేర్లోందిన నగలవర్తకులు,
మదరాసు

RIMI LIMITED REGD.
ప్రాడక్టులు
వైద్యులకు సహాయకారిగా నుండి రోగులకు గుణము కలిగించును.
అమిథెరోపిల్: పాండురోగమునకు (రక్తక్షీణతకు) నిస్సత్తువునకు అమోఘమైన మందు. ధర 20 బిళ్లలు రు 1-14
కలోకిల్: అన్నివిధములైన నొప్పులకు దివ్యౌషధము. అతీర్పరు కడుపునొప్పులను, గుండెనొప్పులను, తలనొప్పిని, పార్శ్వపునొప్పులను తగ్గించును. ఐహాస్టు నొప్పులు (ముట్టుపట్టు) కూడా వెంటనే తగ్గించును. ధర 12 బిళ్లలు అ 8
పి. ఎస్. ఆర్. 3: బలమునకు, ధాతుపుష్టికి, కామశక్తికి యుక్తమైనమందు వీర్యమును వృద్ధిపఱచి ఎల్లరకును దాంపత్య జీవితానందము కలిగించును. ఇది పురుషులకుమాత్రమే. ధర 25 బిళ్లలు రు 5/-
పైరెక్సిల్: మలేరియా జ్వరమునకు ప్రసిద్ధిగాంచిన దివ్యౌషధము. ఆరంభదశలో నున్న బోదజ్వరమును మిగత అన్నిజ్వరాదులను (పైపాయిడ్ తప్ప) నివారించు ఔషధము. ధర 10 బిళ్లలు అ 10
వివరములు, యేజన్సీషరతులు దూయ్యపొప్పరర్లనుండి తెలిసికొనవచ్చును.
THE RESEARCH INDIAN MEDICAL INSTITUTE, LTD.,
102, Armenian St., G. T., Madras.

Tel: Jothi
జ్యోతిరత్నవజ్రాలు
REGD:
ధర వివరములకు:—
రాళ్లుచెక్కిన బంగారునగలు అమ్ముబడును.

డాక్టరు పట్టాభిగారితో ఒకపూట

ఆచారి-పట్టాభిగార్ల ఛలోక్తులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

డాక్టరుగారు ఎక్కడ విడిది చేస్తే అకొక చిన్నపథలాగా తయారవుతుంది. కస్తూరిబాయి సుస్తీగా ఉన్నప్పుడు గాంధీజీ జానా యూరేనా పవరలని వచ్చిందని ప్రసంగవశాన మద్రాస్ విడిదిలో ఇలా అన్నారు:

"మీరు మా ఇష్టంవచ్చిన వైద్యుణ్ణి పిలిపించుకోనిస్తారా లేక పెరోల్ మీద వదలిపెడతారా" అని వైస్రాయిని మహాత్ముడిగేగాడు. చూచారా వ్యవహారం. వైద్యుణ్ణి కోరినవాణ్ణి రప్పించుకోవచ్చునట. బయట ఉంటే ఎప్పుడు అవసరమని తోస్తే అప్పుడు లోపలికి రానిమ్మని అడగాలట. అప్పుడు జెయిలువారు అవసరమని తోస్తే రప్పిస్తారట. అంతేకాకా బయట కారులో ఆయన ఉండాలట. ఆత్మగౌరవం, పరువు ప్రతిష్ఠ కలవాడెవ్వడూ ఈ ఏర్పాటుకు అంగీకరించలేడు. చివరకు ఏమైతేనేమి ఆమె ఆత్మారామగర ఘర్గానికి బలి అయిపోయింది".

* * *

ఇక బేగం అబ్దుల్. ఆమె కొంతకాలం జబ్బుతో తీసుకుంది. ఏప్రిల్ 5వ తేదీన విమానంమీద ఆజాద్ ఆమెదగ్గరకు వెళ్లటానికి వైస్రాయి ఉత్తర్వు చేశాడు. కాని అది అమలుజరిగేసరికి ఆమెప్రాణం కాస్తా 9వ తేదీన హరీ అన్నది. ఇంత కన్న బారుణం ఏముంటుంది. జారీఅయిన ఉత్తర్వును అమలు చెయ్యటానికి బ్రిటిష్ ప్రభుత్వం ఎంతకాలం తీసుకుందో చూస్తే దాన్ని అసమర్థత తెలిసిపోతుంది.

* * *

అహ్మద్‌నగర్‌లో ఉన్న 970 రోజులూ ఎంతమాత్రం వృథాపోనివ్వలేదు. సాహిత్య వ్యాసంగం, గ్రంథవ్యాసంగం, ఎడతెరి అభీష్టక్రమంలో వారు నిమగ్నులయ్యారు. అక్కడ ఉన్నవాళ్లలోనేనే హిందీపుస్తకాలు ఎక్కువ తీసుకువెళ్లిన వాణ్ణి. అంతా నాదగ్గర అడిగిపుచ్చుకు తీసుకపోతూ ఉండేవాళ్లు. వర్కింగుకమిటీ మెంబర్లు అంతా అంతకాలం కలిసి ఉండటంవల్ల ఒకరి అంతర్యం ఇంకోరు పూర్తిగా గుర్తెరుగటానికి అవకాశం చిక్కింది.

* * *

పైరెగతి ఖైదీలకు రోజూకు 1-12-0 లు భోజనానికి వెచ్చిస్తారు. అదిగాక కొంత మెడికల్ అలవెన్సులు ఇస్తారు. సుమారు నెలకు 80 రూ తంపిమీద వెచ్చిస్తారు. వీరికెంత సుఖంగా మేపుతారో, ఏ క్లాసు ఖైదీలపై అంతకని చూపిస్తారు. అది చాలా ఘోరం. అన్నిసౌకర్యాలూ ఉన్నవాళ్లుగూడా బయటకు ఎప్పుడు తిరిగినద్దామనుకుని ఆత్రపడటం నాకుగిట్టదు. నా మట్టుకు నేను ఇంకా కొంతకాలం ఉండమన్నా ఉండేవాణ్ణి. విడుదలచేస్తే పెద్దవాళ్లతోబాటు అందరినీ విడుదల చెయ్యటం యుక్తంగా ఉండేది.

అయితే వాస్తవమైన కాంగ్రెసువాడెవడూ విడుదలకోసం పాకులాడడు. ప్రతిష్టంభన సృష్టించటమే మనపని. దాన్ని సమర్థించే బాధ్యత ప్రభుత్వానిదే.

* * *

సత్యాగ్రహి తత్వం సుఖం వచ్చినా కష్టం వచ్చినా సమంగా స్వీకరించటమే. సత్యాగ్రహి మృత్యువు వచ్చినా సిద్ధంగా ఉండాలి. దేశంకోసం ఏమైనా సహించవలసిందే. పట్టాభి అంటే 'ఎవర్‌రెడీ' పట్టాభి అని నాపు నేనే టైటిల్ ఇచ్చుకున్నా. అపకారికి ఉపకారంఆశించేవ్యాపారంలోనే సత్యాగ్రహ తత్వం సూక్ష్మంగా ఇమిడి ఉంది. ఎప్పటికైయ్యదిప్రస్తుతమప్పటికాకాటలాడి అన్యుల మనసుల్ నొప్పించక తానొప్పక తప్పించుకు తిరుగువాడు ధన్యుడు. అన్న విషయాన్ని ఆదలంబించాను. ప్రస్తుతం అంటేప్రేందర్యోచితమైనది అని అన్వయించుకోవాలి గాని వేరు అర్థం కలిపించరాదు.

* * *

ఖైల్లో కాంగ్రెసు చరిత్ర రెండో భాగం పూర్తి చేశాను. కాంగ్రెసు కార్యసంఘసభ్యులు అనుదినమూ జరుపుతూ ఉండిన సంభాషణలు ఏనాటికానాడు వ్రాశాను. నా బట్టలకూ, బనీన్లకు, సాక్కాలకు, పరిసరాలకు నేను పరికిస్తగాలు మా ఆవిడకు 'ఒకటిరెండు చీరలుకూడా అవుతుంది. పనికవలసినవాడు గమనించవలసిన విగ్రహం 'నేనూ వడికాను' అనే గ్రంథంలో వ్రాశాను.

* * *

నేను ఎన్ని చిన్న కాగితాలు (రాపర్లు) సంపాదించాను నో తెలుసునా! పదివేలు. అదిగాక నాదగ్గర చిన్న పేపరులుకొన్ని రాట్నం పెట్టెలో పెట్టా. అవన్నీ నీనాడు నాదగ్గరకు వచ్చి పట్టాభి నీదగ్గర ఏ చిన్న పేపరు ఉంటా అన్నాడు. ఇచ్చాను. ఇంకోటి కావాలా అన్నాను. పాత కాగితాలోలిడు, దాన్ని 8 పేపరులుఉంటే ఇచ్చా అతనికి కావలసినవి తీసుకున్నాడు తర్వాత ఆటోలు ఇంకెందుకో ఉపయోగపడింది. చిన్నప్పటినుంచీగూడా ఈచిన్న విషయాల దగ్గరనుంచీ ఎంతో పొదుపుగా ఉండటం నా కలవాటు అయింది. జెయిలుకు వెళ్లేటప్పుడు ఏ విధంగా ఉన్నానో ఒకటి రెండు పొన్లు అటూ ఇటూగా అల్లాగే వచ్చా.

* * *

విడిదిలోకి జెయిలుకు వెళ్లినవారు కొందరు చూడటానికివచ్చి మీరు మంచి ఆరోగ్యంగా ఉన్నారే అన్నారు. 'ఆ-అందుకోసమే మిమ్మల్నందర్నీ అక్కడికి రమ్మనించా మన్నారు. డా॥ పట్టాభి గారు.

* * *

సి. రాజగోపాలాచారిగారు డాక్టరుగారి విడిదికివచ్చారు. మేయర్ రాధాకృష్ణ పిళ్లై, డాక్టరు సుబ్బరాయన్, ఎస్. ఎస్ వరదాచారి, తెన్నేటి విశ్వనాథం, బి. ఎస్. మూర్తి, కనకేల రంగారెడ్డి, కె. శ్రీనివాసన్ ఖానా సుబ్బారావు మున్నగువారు వచ్చారు. సుబ్బరాయన్ గారూ! మీప్రమాణం మీరు నిలబెట్టుకుంటూ వస్తున్నారే అని డాక్టరుగారు అన్నారు. మరొకరు ఆయన ఇంకా కొంచెం లావెక్కాడన్నారు. అబ్బే-అది వయస్సు పెరగటంవల్ల వచ్చిన వన్నెలు అని డాక్టరుగారన్నారు.

* * *

నేను బయటకు వచ్చే సరికి లోకం అంతా మారిపోయింది. ఎంతో మంది స్నేహితులు, ఆప్తులు పోయారు, అన్నారు డాక్టరుగారు. లోకంమారింది చెడ్డకొద్దీ అని ఒకరూ అది దెయ్యాల్లా అనుకుంటే అల్లా భావించుకో వచ్చునని ఇంకొకరు అందిచ్చారు. శ్రీమతి రుక్మిణీ లక్ష్మీపతి, రాధాబాయి, సుబ్బరాయన్, కృష్ణాబాయి, నింబ్కార్, మోహన్‌లాల్ మేహతా సతి డాక్టరుగారిని చూడటానికి వచ్చారు. అదివరకు ఫలానివారి అమ్మాయిని ఫలానివారికి ఇచ్చి పెళ్లి చేస్తాయి అని రుతిలేఖలు వచ్చేవి. ఇప్పుడు ఫలానివారికి, ఫలానివారికి వివాహం జరుగుకుంది. అని వేస్తున్నారు. అంటే సమానహక్కులు ఇచ్చారన్నమాట అన్నారు. శ్రీ సి. రాజగోపాలాచారిగారు పట్టాభి-ఇంకా నువ్వు బయటకువచ్చి ఆస్టేట్ నేపుకోలేదు. నాల్గుమూలలా తిరిగి బయట విషయం తిన్నగాచూచి మాట్లాడితే బాగుంటుంది అన్నారు! అదే నాతో వచ్చిన చిక్కు. నాకు దాపరికం అనేది లేదు. అనుకున్నదేదో కుండ బద్దలుకొట్టినట్లు చెప్పడమే అలవాటు అన్నారు.

* * *

ఒకసారి ఒకతమాషా జరిగింది. ఖద్దరు కొట్లోకూర్చున్నా. ఒక అమ్మాయివచ్చింది. చీరకావాలంది. కనీసం 100 చీరలైనా చూపించా. ఏదీ నచ్చలేదు. ఒకచీర అంచు, ఇంకోచీరపువ్వు, మరోచీర నెరవు, ఇంకోచీర పొడవు అన్నీ పెట్టి ఒకచీర నెయ్యవలసిందని ఆర్డరు ఇచ్చింది వ్రాసుకున్నా. ఎన్నిచీరలు కావాలి అమ్మాయీ అన్నా. ఒక్కచీర చాలు అంది. ఒక్కచీరఅయితే మగ్గానికంతా ఖర్చు అవుతుందో ఆ అమ్మాయికి తెలియదు. 'సరే నీ జన్మలో ఒక్కచీర ఒక...ఎన్నకోలేవు' అన్నాను. ఆ అమ్మాయికి కోపం వచ్చినట్లుంది. అయితేం ఇప్పటివాళ్లు కొందరి తత్వం తెలియటానికి ఉదాహరణగా చెప్పా. అల్లా అనేసరికి రుక్మిణీ లక్ష్మీపతి మీరు ఆడవాళ్లంటే కొంచెం పరుషంగా ఉంటారని నా అభిప్రాయం. ఆడవాళ్ల చీరలూ, రవికలూ, మనస్తత్వాలు అన్నీ స్పెషల్‌గా స్టడీ చేశారు గాబట్టి మీరు స్త్రీయనచరిత్ర వ్రాసి అందులో వివరంగా ఈ విషయాలు ఎందుకు వ్రాయరూడా అన్నదామె.

* * *

వరదాచారిగారు వచ్చేసరికి 'ఓ అడా-వరదాచారి వందిరికారే' అన్నారు. ఈయన ప్రతివాళ్లనీ అడా-అని పిలుస్తారని ప్రతీతి. రాజగోపాలాచారి 'అడా' అంటే ఆశ్చర్యార్థకం సంబోధనార్థం ఉంది' అన్నారు. 'రాజగోపాలాచారీ! నీ పాండిత్యం, ఆన్వయ ప్రతిభ, తార్కికం నాదగ్గర నెప్పకు' అన్నారు. అంతా నవ్వుతూంటేగా 'అయితే తెలుగులో' 'ఆలే' అనేమాట 'అడా' అనేమాట ఒకటేనని రాజగోపాలాచారిగారు అన్నారు.

* * *

తర్వాత చర్చ అరవ తెలుగు సంబంధాలమీదకు పోయింది. భోజనాలు, పిల్లలూ చర్చించారు. పుస్తకాలమాట చెప్పక్కరేదే. 'రివల్యూషను ఇన్ ఫోటోగ్రఫీ' అనే పుస్తకం ఒకటి ఒకరు చెప్పించగా రివల్యూషను అనే మాట ఉన్నందుకు చక్కగువారా పుస్తకాన్ని పెన్సారు చేశారు. రివల్యూషను అనేపదం ఫోటోగ్రఫీలో అయినా వారికి పాడలేనని డాక్టరుగారన్నారు.

* * *

విడిదిలో జరిగిన ఇష్టాగోష్ఠిలో కాశీశ్వరరావుగారికి నోంగూర ఆట్టే గిట్టదని రాజగోపాలాచారిగారు అన్నారు. ఆంధ్రుల రాజకీయ అభిప్రాయాలేకాక వారివారి శాకహార రుచిభేదాలకూడా మీరు గ్రహించారు అని డాక్టరుగారు ఇలా వ్యక్తిచేశారు. కాని అరవవాళ్లు గోంగూర, ఆవకాయరుచి మరిగారో మరి వదలరన్నారు.

* * *

డాక్టరుగారి ఆబాల్యమిత్రులు ముట్నూరు కృష్ణరావుగారిని చూచారు. కెరుకువాడు వారు ఒకప్పుడు 'డాక్టరుగారు ఇంజనూ-నేనూ లాడ్ వానూ, ముట్నూరి కృష్ణరావుగారు బ్రేవ్‌వానూ' అంటూఉండేవారు. ఊళ్లో ఉంటే ఒకరినొకరు చూసుకొని రోజూ జరిగిన విషయాలు చర్చించుకొని రోజూ ఉండరు. డాక్టరుగారికి 65 వయస్సు కృష్ణారావుగారికి 68 ఇప్పుడు కృష్ణారావుగారు వ్యాధి గ్రస్తులై కొంతిరామమూర్తిగారింట్లో బసచేస్తున్నారు. వీరి చూచే మిత్రం కనీసం నలభైసార్లైనా వచ్చి పోతూ ఉంటారు. కృష్ణరావుగారి స్థితికి డాక్టరుగారు చాలా బాధపడ్డారు. 'ఆయన ఇంగ్లీషులో మాట్లాడకూంటే బిన్నారో లేదో - తెలుగులో ఎంత అనర్గళంగా మాట్లాడుతారో - ఇంగ్లీషులోనూ అంతధారా ప్రవాహంగా మాట్లాడుతారు. ఇవాళ ఆధోరణి వచ్చింది' అని ఆయన్ని చూసినప్పుడే చెప్పారు.

* * *

తర్వాత కీ॥ శే॥ దేశోద్ధారక నాగేశ్వరరావు పంతులుగారి శ్రీబాగ్‌కు వెళ్లి నుప్పొవుగంటు కాలక్షేపం చేశారు. ఈ భవనం చరిత్ర ప్రసిద్ధమైంది, శ్రీ బాగ్ పాక్టరీలో పని అన్నారు. అక్కడ కొంత మంది స్నేహితులు వారిని చూచి వెళ్లారు.

సందికొంపలవుంటి అప్పుడే వచ్చిన మిత్రులు సాంబమూర్తిగారిని సందర్శించారు. అక్కడ ఉన్న కాన్సేపు ఆ నాయకుల ఆప్యాయత చూచి సుచ్చులైంది. మళ్లీ కలుసుకుంటా మనుకున్నారు.

* * *

ఒకదారతో మాట్లాడేటప్పుడు మోచర్ల రామచంద్రరావుగారిని చూసివస్తాను అన్నాను. 'అంటే' మీకూవారికీ మాటలు ఉన్నాయా. వారిపార్టీ పేరు మీపార్టీ పేరు కదా. కాంగ్రెసువారు చాలా అతివాదులుఅనుకుంటానుఅని అతడుఅన్నాడు బ్రిటనులో డిస్రెయిలీ-గ్లాడ్ స్టన్ లు ప్రతిపక్షులైనా రాకపోకలూ వింధులూ సామాన్యసంబంధాలూ ఉండవా అన్నారు డాక్టరుగారు. అనేసరికి అక్కడ ఉన్నవారు నోరుండి.

ఇక్కడ మీరు అంతఇబిగా ఉంటారనుకోలేదు. అని ఆశ్చర్యపడ్డారేమను అని చెప్పారు.

* * *

తర్వాత డా॥ రాధాకృష్ణన్ గారి ఇంటికి వెళ్లారు. సాయంత్రం 'లెట్టి సెంటు కర్నల్ శంకరశాస్త్రిగారిని చూశారు. డాక్టరుగారు హిందీప్రచారసభ ఉపాధ్యక్షులు-కాన్పీపు జిల్లా ప్రచారసభ చూచారు.

* * *

అక్కడనుంచి ఆంధ్రపత్రికా కార్యాలయానికి విచ్చేశారు. పత్రికవారు చేసిన అల్పాహారవిందు ఆతిథ్యపత్కారాలు పొందారు. వ్యవధిలేనందున ఆట్టే సేపు ఉండలేనందుకు విచారించారు.

* * *

వేలూర్ తలపెట్టిన సిద్ధాంతభవనాన్ని కొత్త కర్ణ సభ్యులనేర్పరుచు వైస్రాయి ఆమోదనిమిత్తం సూచించవలెనని ఎమెరీ చెప్పారు బ్రిటిష్ స్కూల్ ఫైనల్ పరీక్షకు కుర్రాళ్లు పంపినట్లుంటుందనే ఒకరన్నారు ఇంతకాలం మీరు లేనిలోటు కన్పిస్తూ ఉందన్నాను. ఇంటిదగ్గర నా భార్యాపిల్లలూ అలాగే అనుకుంటూ ఉండాలన్నారు. పెనుగటికి రామాయణంలో రాముడువారు సీతావియోగ సమయంలో సీతను చూడవలెనని కుమారులపక్షమూ ఆమె పెద్దదోసుందనే శెంకపడినాడట. అని వాల్మీకిశ్లోకం చదువుతూ స్వప్రహణీయంగా సీతారామయ్యగారుమాట్లాడారు.

* * *

రైలుకు వెళ్లిపోయారు. అక్కడ చాల మంది పౌరులూ, విద్యార్థులూ, వచ్చి, వీడ్కోలు ఇచ్చారు, అనేకసంస్థలవారు పూలమాలలుబుద్ధగుచ్ఛాలూ సమర్పించారు. లాంచరొక్కా వేసుకొని, జుట్టులేకుండా ఒకరు దండపెట్టివ్యుకచ్చారు. మగపిల్లాడా-ఆడపిల్లా పెప్పుకోండి. అని డాక్టరుగారు అన్నారు. చివరకు ఆపిల్ల ఆడపిల్లే అనే రహస్యం బయటపెట్టారు.

ఇల్లా జరుగు వైస్రాయ్ ట్రాఫారము మీదకువచ్చి నిలబడటం వెనుక గిట్టవన్నారు. 'అయితే మీ దర్శనం ఇంకెప్పుడు వీరికి లభ్యం అవుతుంది.' అని ఒకరికి గారు. డా॥ పట్టాభికైనా, గాంధీమహాత్మునికైనా అనే జయ జయ ధ్వానాలతో బ్రారీ స్యాసెంజరు కదిలిపోయింది.

మదరాసు రేడియో

జూన్ 20 బుధవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30 సా॥ 6-50 షేక్ చిన్న పీరూసాహెబు (నాగస్వరం) మ॥ 1-0; సా॥ 5-30 కే. యం. గోవిందరాజపిళ్లై. మ॥ 2-10 చల్లా సత్యవతి మ॥ 2 30 కే. పి. నారాయణరావు (వీణ) మ॥ 3-0 యస్. సుందరేశన్. సా॥ 7-15; రా॥8-15 టి. వి. రత్నం. రా॥10-0 రికార్డులు.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-0 తెలుగులో వార్తలు. సా॥ 7 0 అనుసరణీయ ఆదర్శాలు - రష్యా కార్మికుడు (ఇంటూరి వెంకటేశ్వరరావుచే తెలుగుప్రసంగం.) సా॥ 7-15 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

మదరాసు ధరలు

మదరాసు, జూన్ 18:

వేరుసెనగ; (531 పౌ॥ దా॥ 1-కి ఎప్పుకోస్తా గిద్దంగులు) క్రొత్తరకం మెషిన్‌పప్పు డిలీవరీ వెల 54-0-0 59 8 0 చేరుసెనగనూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గలది) 1-కి చెక్కురకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ (సేల్స్‌టాక్సుతో సహా) రు. 138-0-0 140-0-0 పెంకాయ నూనె 38 పౌనుగల డబ్బా 1-కి 19-4-9 కొబ్బరి కాయలు (సిలోనురకం) 1100-కి 130-0-0 50-0-0; రెండోరకం కొబ్బరిచేరి 95 0-0, 65 0-0: ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు వర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులుగలది 190-0-0. చక్కెర: కాన్పూరు 52 6-0 53-1-0.

బంగారు: వెండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు పవరను 1-కి (పల్లరధర) 53 12-0 పెట్టా బంగారు తులం 79 14-0. సీసవెండి తులము 100-కి (రెడి) 139-4 0 తులం వెండి 1-కి 1-7-0.

నూలుధరలు

మదురమిల్సు:— 30 నెం. బూడిదెరంగు 10 పౌ) రూ. 11-9-0. 40 నెం. బూడిదెరంగు (10 పౌ) 17-14-0. 60 నెం. బూడిదెరంగు (5 పౌ) 19-0-0. 80 నెం. బూడిదెరంగు (5పౌ) 25-0-0. కోయంబత్తూరు మిల్సు: నెం. 20కి కంబోడియా (10 పౌ) 11-10-0 40 నెం. కానుపేరు (10 పౌ) 17-14-0. 40 నెం. ఇతరరకాలు (10పౌ) 17-14-0. 60 నెం. కాశారి మొదటిరకం (5 పౌ) 19-0-0. 60 నెం. కాల్పిన్ (5 పౌ) 19-0-0. 80 నెం. ఇతరకాలు (5 పౌ) 25-0-0. 100 నెం. ఇతరకాలు (5 పౌ) రూ. 32-8-0.

అస్మదీయము
వేరుసెనగ నూనెలీయు ప్రెస్సులు
పప్పరాట్నములు, ఫిల్టర్లు, నెరకుగానులు, షెల్లర్లు, బేరింగులు, యస్. ఓ. ఆర్ కాకినాడకు అమ్మకమునకు సిద్ధముగా నున్నవి.
The National Engineering Work
Choday Apparao, Cocanada.

రాజవైద్య బి. యస్. రావుగారి
గంజాం ఆయుర్వేదిక్ ఫార్మసీ, బరంపురం
'అమరమహౌషధము
"నా స్నేహపరిచయము గల ఎనుండ్రప్రభుత్వోద్యోగులు మీ పరిహారప్రకారము ధమరమారిహారు, వ్రాణము, చూర్ణము, తైలము విధిప్రకారం యిచ్చి పైనకం. తత్యాశ్చర్యమైన గుణము కలిగినది. మూడు నాసులవుండి ఎనిమిదిరూపములలో ఎనమందురు కూడా పూర్తిగా బాగుపొందినారు. నీ అద్భుతగుణము చూచి యిదియొక అమరమహౌషధ మని ప్రజలు కొనియాడుదురు మన్నారు. ఇక మీరు ఈ ప్రాంతంలో గొప్పగ వైద్యము పొనరుంచండి."
(సం) డి. ఆర్. రావు, S. M
ఇట్యాదు. B. N. Ry

ఫ్యాక్టరీ - "తిరుచినాపల్లి" Telegram: "Santha" Trichinopoly.
ఒరిజినల్
శాంతా వజ్రములు
మిక్కిలి ప్రకాశమైనవి
రిజిస్టర్డు రిజిస్టర్డు
నెం. 61228 నెం. 61228
రాయల్ స్టార్ వజ్రములు
గ్యారంటీ పౌను గెట్టిడిమ్మిలో తయారుచేయబడిన రాళ్లుపెట్టిన నగలు మావద్ద చిక్కును.
బయటూరు ఆర్డర్లు వెంటనే గమనింపబడును.
ప్రొప్రయిటరు:— వి. పి. నరసింహులు నాయుడు,
షరాఫు వ్యాపారం, పెద్దబజారు, తిరుచినాపల్లి.

కుబేరుడు కూడా
ప్రఖ్యాతి గాంచిన బి.ఎస్.ఎ. కన్న
ఎక్కువ సామర్థ్యముగల
సైకిలును కొనజాలడు
BSA

దీర్ఘోపయోగమునకు, చరువును హెచ్చుటకు కావలసినంతకన్న ఎక్కువ సామర్థ్యము గలిగియున్నవి.
బి.ఎస్.ఎ. సైకిళ్లను ఇప్పుడు తెప్పించుట చాలకష్టము యుద్ధానంతరము ఇంతకన్నను ఎక్కువ సామర్థ్యముగల సైకిళ్లు ఎక్కువగా లభించగలవు
బి. ఎస్. ఎ. సైకిళ్లు మరియు మోటారు సైకిళ్లు
బి.ఎస్.ఎ. సైకిళ్లు బి. ఇంగ్లాండు
Copyright B S A Cycles, Ltd. Iw(E)LTD.

సుకుమారమైన చర్మానికి
యెక్కువ రక్షణ కావాలి
ప్రతి కోమలమైన శిశువు చర్మాన్ని కూటికూర సబ్బు Cuticura Soap కాపాడును.
Cuticura SOAP MEDICINAL TOILET
కూటికూర సబ్బు
CUTICURA SOAP

రిజువైన్ ఔషధక్రమముచే
యౌవనపు
ఆనంద దినములు
తిరిగి పొందండి.

యౌవనం తిరిగి పొందేది ఎట్లు?
ఆశ్చర్యమేమంటే యౌవనం వారంరోజులలో తిరిగి సమకూరును. ది కాని ఈ వారంరోజులూ నిష్కర్షగా ఆత్మనిగ్రహం అవలంబించాలి. కాబట్టి ఇలా నిగ్రహించగలవారు ఈ ఔషధం ఉపయోగించాలి. మొదటిరోజునే ఒక అద్భుతమైన మార్పు కనబడుతుంది. చెయ్యవలసిందంతా దీనిని వారంరోజులు నిగ్రహించటం. ఆ పైన సంవత్సరాలతరబడి మీకు తిరిగి జవసత్వాలు లోపించవు. రెండు మందులున్నవి - ఒకటి లోపలకు పుచ్చుకునేది, రెండవది పైపూతకు. ఈ ఔషధ క్రమమంతా కలిసి రిజువైన్ అని ప్రసిద్ధిపొందింది. లోపలి మందు మొదటి మోతాదే సర్వసంపూర్ణమైన మార్పు ఆరంభమైనట్లు మహత్తరంగా పనిచేస్తుంది పైపూత మందుకూడా మొదటిరోజునుండే అద్భుత శక్తి చూపిస్తుంది. మనిషి నవ్వెరపోతాడు. ఏమంటే ఒక సముద్రమంతా శక్తి, ఉత్సాహం, విద్యుత్ప్రవాహంగా పొంగిస్తుంది. ఈ ఔషధములను ఆరోగ్యవంతుడుపయోగించినా అతడు పూర్తియౌవనం అందిస్తాడు
వెల: పూర్తి క్రమం రు. 5/- పోస్టేజి అ. 10/- లు అదనము.
7 రోజులు పూర్తిగా ఆత్మనిగ్రహం అవలంబిస్తామని వాగ్దానం చేసే వారికి ఈ మందులు పంపబడుతవి.
Address to - AKSIRI DAWAKHANA,
Kalan Mahal (A. P. M.) P. B. 41, DELHI.

భయమెందుకు
నందులేనేలేదన్న మహాసుఖులకు, సవా మేహ. మెగ. సవాయ్యాధులకు:—
"లెప్పర్ క్యూర్"
రూపుమాపి సంపూర్ణారోగ్యం సమకూర్చుతుంది!!
లక్ష్మీ & కో (రిజిస్టర్డు) H.O. వాల్తేరు R S
బ్రాంచి: 2/135, బ్రాడ్వే, పో. బా. నం 137, మద్రాసు

ఉచితము

1945–46 సం॥ గోడ క్యాలెండరు.

1945 సం॥ యింకియన్ పెన్ మాడెల్, స్టాండర్డ్ సైజ్ గోడ్లు అద్దరణముల పవిత్రమైన క్యాటలాగు ఉచితముగా యివ్వబడును. 4 ఫ్యాన్సీ గానాలు, 2 బాంబే ఫ్యాషన్ వుంగరములు, ఒకజత పెవులపోగులు, ఒక లాకెట్ కలిగిన గొలుసు పెట్టు, యీ కన్నవన్ని చేయగలుగుచు ప్రాసకొనువారికి పంపబడును. 8 (2–57)

KAKKHANA NAYA SONA,
(A.M) Anarkali Lahore.

ఈ క్రింది అంకెలను గమనింపుడు

మొత్తముక్రయిమములు పరిష్కరింప బడినవి రూ. 3·8 కోట్లు మించినవి.

మొత్తముసోపారము అమలులో నున్నది రూ. 19·32 కోట్లు.

కొత్తవ్యాపారము 1944–లో పూర్తి అయినది రూ. 4·73 కోట్లు మించినది.

N.F.C./L6–7

నేషనల్
ఇన్షూరెన్సు కంపెనీ లిమిటెడ్
7, కౌన్సిల్ హౌస్ స్ట్రీటు, కలకత్తా.

మదరాసు బ్రాంచి: నేషనల్ ఇన్షూరెన్సు బిల్డింగు, 862, పైనాబజారురోడ్డు, ఎస్ప్లనేడ్. సబ్ ఆఫీసులు: బెంగుళూరు అండ్ మధుర

కంట్రోలు ధరపైన ఈక్షణమె దొరకును

నం. 712 ఎవరెడి బ్యాటరీలు

కలకత్తా, బొంబాయి, మద్రాసు, కొచ్చిన్ ఢిల్లీ మరియు కరాచీలయందు చిల్లరధరలు. ఒక్కొక్కటి రూ. 0-4-6. ఇతర పోట్లయందు రూ. 0-5-0.

హెచ్చుగా చెల్లించవద్దు

EVEREADY

NATIONAL CARBON CO. (INDIA) LTD.,
Calcutta, Bombay, Madras, Cochin, Delhi and Karachi.

INDIAN POSTS AND TELEGRAPHS DEPARTMENT.

Recruitment of Telegraphists.

Applications are invited from members of the minority communities (viz. Anglo-Indians including Domiciled Europeans, Muslims, Indian Christians, Sikhs and Parsis) and scheduled castes, for temporary posts of Circle Service Telegraphists in the Indian Posts and Telegraphs Department in the scale of Rs. 45-15-3-60-4-120. Selected candidates will be given an initial pay of Rs. 55/- p. m. the difference being absorbed in future increments. Dearness allowance will be paid in accordance with the rules in force.

2. Candidates (a) must have passed the Matriculation or an equivalent examination of a recognised University in India (a pass in the English Middle School Examination will also be accepted), (b) must not be below 17 or above 23 years of age on the 1st July 1945 and (c) must be domiciled in the Madras Circle. In regard to candidates belonging to the Scheduled castes, the upper age limit is 26 years. The domicile condition does not apply to Anglo-Indians.

3. Selected candidates will be given training for about 7 months during which period they will be granted an allowance of Rs. 40/- p. m. All the appointments are temporary and do not confer upon the candidates any claim for permanent employment in the Department. The orders of the Government regarding reservation of posts for Minority communities and Scheduled castes will be observed.

4. Application should be in the applicant's handwriting and should be accompanied by attested copies of (a) certificate of highest academical examination passed. An applicant who has passed only S. S. L. C. Examination should send a certificate from the Head of the institution in which he studied stating whether he has been declared eligible for College course of study. (b) the examination or University certificate or an extract from the School or College register showing the exact date of birth according to christian era, and (c) certificates of character and conduct from two respectable persons, not relatives, who are well acquainted with the applicant in his private life. Copies of certificates should be attested by a Gazetted Officer or Magistrate. Originals if sent will not be returned.

5. Applications should reach the office of the undersigned on or before the 30—6—45. Applications received after this date will not be considered.

6. Applications should be addressed to M. A. Hamid Khan, Esquire, M. B. E., Deputy Postmaster - General (Staff), Mount Road, Madras.

POSTMASTER-GENERAL,
Mount Road, MADRAS.

The New India Assurance Company, Limited.

(Head Office: BOMBAY)

Transacts: **Fire, Life, Marine & Accident.**

Chairman: Sir Chunilal V. Mehta.
Vice-Chairman: J. R. D. Tata Esq.

LIFE BUSINESS FIGURES.

New Business in 1944	Exceeds Six Crores.
Total Business in Force as on 31st December 1944.	Exceeds Twentyone Crores.

FINANCIAL FIGURES.

Paid-up Capital.	Rs. 71,21,055.
Total Funds:	Exceeds Six Crores.
Total Assets:	Nearly Eight Crores.
Total premium received since inception.	Exceeds Rs. 22 Crores.
Total Claims Paid.	Exceeds Rs. 11 Crores.

The Best Indian Company to insure with or represent.

Apply to:
Madras Branch, 4 & 5, First Line Beach.
K. GANAPATHI, *Branch Manager.*

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G.T. Madras

వేవెల్ ప్రతిపాదనలు

బి. శివరావుగారు

శాన్ ఫ్రాన్సిస్కో, జూన్ 16: హిందూ న్యూఢిల్లీ విలేఖరి శ్రీ బి. శివరావుగారు అమెరికను ఆబ్జర్వేటర్ ప్రెస్ ద్వారా యిట్లు వ్రాయుచున్నారు: నిన్న భారత దేశమునకు గావింపబడిన సూచనలను భారత రాజప్రతినిధి వేవెలు ప్రభువు సిమ్లాలో జూన్ 25 తేదీన జరుపు చిన్న నాయకుల సభకు వివరించి చెప్పును. ప్రస్తుతము బ్రిటిషు శ్వేతపత్రము నందలి అనేక విషయములు అస్పష్టముగా వున్నవి. వ్యక్తిలో ఈ పత్రము, మూడు సంవత్సరముల క్రిందట భారతదేశము నిరాకరించిన క్రిప్సు సూచనలను మించి వెళ్లుటలేదు. క్రిప్సు సూచనలలో లేని విషయము, ఒక్కటి మాత్రము ప్రస్తుత సూచనలలో వున్నది. అది యేదన: విదేశాంగ వ్యవహారముల శాఖ రాజప్రతినిధి నుండి భారత కార్య వర్గ సభ్యునికి మార్చబడుచున్నది. తక్కిన అన్ని విషయములలోను 1942 సం॥ క్రిప్సు సూచనలును, ప్రస్తుత సూచనలును ఒక్కటిగానే వున్నవి.

చర్చిలుగారు గత వారము ఎన్నికల విజ్ఞప్తి గావించుచు భారతదేశము అధికారమునకు యెక్కువ అవకాశములు కలిగింప వాగ్దానము గావించియుండెను. వేవెలు సూచనలు ఆ ప్రకటనకు లోబడియున్నవని తలపవచ్చును. కనుక అవి భారతదేశమునకు అధికారము ప్రతిపత్తి యొసంగుటలేదు.

తాత్కాలిక సమస్యా పరిష్కారమునకు రాజప్రతినిధి గావించుచున్న ప్రయత్నములు భారత నాయకుల తోడ్పాటు మూలమున సఫలమైన యెడల గూడ కార్యనిర్వాహక వర్గమునకు విదేశములలో తమ ప్రతినిధులను నియమించు స్వాతంత్ర్యము వుండును. ప్రస్తుత సమయమున బ్రిటిషు సామ్రాజ్యం నేపాలు వాషింగ్టనలోను, చుంకింగులోను ఏజంట్లని పిలువబడు భారత ప్రభుత్వాధికారులు వున్నారు. బహు చిన్న దేశముల మంత్రుల సహోదాకంటె పెద్ద హోదా తక్కువగా వున్నది. ఇప్పుడు సూచింపబడుచున్న మార్పు యిప్పటివారిని తీసివేసి క్రొత్తవారిని నియమించుటకు మాత్రమే సంబంధించి యున్నదో లేక వారిహోదాను హెచ్చించుటకుగూడ సంబంధించియున్నదో స్పష్టమగుటలేదు. తమ ప్రతినిధులకు రాయబారుల హోదా వుండవలెనని భారత నాయకులు తప్పక పట్టుబట్టెదరు. మాస్కో, కైరో, టెహెరాను, సన్నిహిత, మధ్యప్రాచ్యముల యందలి యితర కేంద్రములలో తమ ప్రతినిధులు వుండవలెననుగూడ వారు పట్టుబట్టెదరు.

దేశరక్షణ శాఖ

జేనరక్షణ సందర్భమున, జపానుపై యుద్ధము కొనసాగించు బాధ్యత లార్డు లూయీ మౌంటుబాటన్‌పై వుండును. భారతీయులు రెండుకోట్లకు లోరవచ్చును. (1) సైనికులను చేర్చుకొను విధానమునకు, సైనికులను యింటికి పంపివేయు కార్యక్రమముతోను, జాతీయ నౌకాదళము, విమానదళమును అభివృద్ధి చేయు పనులతోను తమకు యెక్కువ జోక్యము వుండవలెననునది. (2) మిత్ర మండలి సభలలో ప్రాతినిధ్యముండవలెననునది.

పరిష్కారమునకు గల అడ్డంకులలో ఒకటి గాంధిమహాత్ముని సూచనవల్ల తొలగిపోయినది. కాని అడ్డంకియిదియొక్కటే గాదు. ఇంకా అనేకమువున్నవి. ఇప్పుడు తొలగినది గప్పు అడ్డంకిగూడ కాదు. కార్యవర్గములోని మెజారిటీ నిర్ణయమును వీటోచేయు రాజప్రతినిధి అధికారంపై క్రిప్సు రాయబారములు భగ్నమయ్యెను. సిమ్లాసభలో ఈ విషయమును వేవెలు ప్రభువు స్పష్టీకరింపవచ్చును.

బ్రిటిషు పార్లమెంటు యెన్నికలు దగ్గరకువచ్చినవి. ప్రస్తుత ప్రభుత్వస్థానే లేబర్ పార్టీ ప్రభుత్వము యేర్పడుటకు అవకాశము కలదు. ఈకారణంచేత లేబర్ పార్టీనుండి భారతదేశమునకు యెక్కువ లభించునా యను విషయము గూడ విచారింపదగియున్నది.

హైదరాబాదు ఆంధ్రసభ

హైదరాబాదు, జూన్ 18: హైదరాబాదుజిల్లా ఆంధ్రమహాసభ ప్రథమసమావేశం రెండురోజులుంచి జరుగుచున్నది. నిన్నరాత్రి పూర్తయినది. మూడపాటి రామచంద్రరావుగారు సభాధ్యక్షతవహించారు. ఆంధ్రమహాసభలో చీలికలు వచ్చినందుకు చింతిస్తూ రాజకీయాధికారం లేకుండా ప్రజలశ్రేయస్సు బాగుపడదన్నారు. శ్రీ యల్లారెడ్డిగారు సభను ప్రారంభిస్తూ నిజాం ప్రభుత్వపు అభివృద్ధి విరోధక విధానాన్ని నిరసించారు. సభలో సుమారు 30 తీర్మానాలు చేశారు. వేవెల్ ప్రస్తావనలో లోటుఉన్నా కాంగ్రెసులీనసమాధానం కలిగితే ప్రజలకు లాభదాయకంగా పనిచేయవచ్చునని తీర్మానించారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులుగా శ్రీ సి. రామలింగారెడ్డిగారి సెలవులో జూన్ 16 నుండి సెప్టెంబరు 1 వరకు లక్ష్మణరావు సుబ్బారావుగారు ఉపాధ్యక్షులుగ పనిచేయుచున్నారు.

"విమర్శలు వద్దు"

రాజగోపాలాచారిగారి విన్నపం

మదరాసు, జూను 18: సి. రాజగోపాలాచారిగారు తిరువళిక్కేణిలో ఆపరేటివు సొసయిటీ ఉద్యోగుల సంఘవార్షికోత్సవమునందు నిన్న సాయంకాలం ఉపన్యసించుచూ, ఈ సంఘం ప్రజలకు అన్నిసమయములందు చేస్తున్న సేవను కొనియాడి పిమ్మట, వేవెలు సూచనలగూర్చి చెప్పుచు యిట్లనిరి:- నేను వ్రాయబడిన సూచనలగూర్చి చర్చింపనున్న సభలో పాల్గొనవున్నాను కావున, వాటిని గూర్చి ఇపుడెట్టి అభిప్రాయం చెప్పను. కాని ప్రజలు వానిని గూర్చి అనుచితమయిన విమర్శలు తొందరపడి గావించి, అనుకూల పరిస్థితులు సృష్టింపరావని విన్నవింతును. మూడేండ్ల నుండి ఇండియా అడవుల పట్టినట్లుకదా. ఇప్పటికైన స్వరాజ్యమార్గం అనుసరించుచున్నది. కనుక ఈ అవకాశాన్ని బాగా ఉపయోగించుకోవాలి."

మద్రాస్ పౌరసభ విమర్శ

మదరాసు, జూను 17: "వేవెలు సూచనలు కేవలం తాత్కాలిక యేర్పాటులకు సంబంధించినవి. ఇండియాయొక్క ఆర్థిక రాజకీయ స్వాతంత్ర్యం పూర్తిగ ఒసంగబడువరకు, భారతీయులు తృప్తి పడరు" అని వి. వి. గిరిగారు నిన్న సాయంకాలం లక్ష్మీపుర యువజనసభయందు అధ్యక్షత వహించి చెలిపిరి.

సి. ఎన్. ముత్తురంగముదల్యారు ముందుగ ఉపన్యసించుచు, వర్కింగుకమిటీ సభ్యులను విడుదలచేసినను ఇంకా పెక్కండ్రు కాంగ్రెసువారు జెయిలులో నున్నారనియు, అ. భా. కాం. సంఘం పై నిషేధం తొలగించలేదనియు, అందుచే జాతీయాభిప్రాయాన్ని అణచివేసే భావం యింకా పాలకుల కున్నట్లు రుజువగుచున్నదనియు చెప్పిరి. భారతీయులలో మరింత చీలికలు కలుగజేయుటకే వేవెలుగారిమాటలు ప్రకటింపబడినవి. వారు పిలిచే అధికారులు యిచ్చివరకు అసెంబ్లీ నిరాకరించిన వాటన్నింటిని పునరుద్ధరించుటకే వినియోగించిరి కనుక, వారు నియమించే కార్యవర్గం వారికే జవాబుదారిగా నుండును కనుక, యీ మార్పువల్ల ప్రయోజనముండదనిరి.

గిరిగారు, వావెలు సూచనలగూర్చి వర్కింగుకమిటీవారే తగు సమాధానం చెప్పగలరనిరి. తామేమి చెప్పమనిరి. కాని ప్రధాన పరిస్థితులనుగూర్చి తన అభిప్రాయం తెల్పుచూ, శాసనస్థాపకసభలో పెద్దరాజ్యాల వైఖరిబట్టిజూచిన, వారనే ట్రస్టీషిపు కోతలుయిరే, ఇండియావంటి దేశాలకు ఎన్నడూ మోక్షం లేదనిపిస్తోంది. ఇంగ్లాండులో లేబరుమంత్రివర్గంవచ్చినా ఇండియాను దోచుకోడం తప్పదు. కనుక స్వాతంత్ర్యం ఇంగ్లీషువారిచేతిలోనుంచి లాగి ప్రీంక్వాలంటే ఇండియాలో అన్నితరగతులవారు ఐకమత్యంతో పనిచేయాలి.

యుద్ధానంతర పునరుద్ధరణ కార్యక్రమాలన్నీ ఇంగ్లీషువారిమేలుకొరకే నిజంగా ఉద్దేశించబడ్డాయి యన్నారు.

కె. ఎస్. రామస్వామిశాస్త్రిగారు వందనము లర్పించుటతో సభముగిసెను.

కె. ఎస్. రామస్వామిశాస్త్రిగారు, హిందూమహాసభ ఉపాధ్యక్షులు, వేవెలు స్కీములో లోపాలన్ని వివరించి, అయినా యుద్ధకాలపు అవసరపు రాజీయత్నంగా దీన్ని కొద్దిమార్పులతో అనుసరించి కొంతమేలు జరగవచ్చునిరి.

టి. ఆర్. వెంకట్రామ శాస్త్రిగారు

అ. భా. విశేషవాద మహాసభ కార్యవర్గాధ్యక్షత వహింపు టి. ఆర్. వెంకటరామ శాస్త్రిగారు 21 వ తేదీన మదరాసు విడచి పోవుదురు. ఈ కార్యవర్గమునందు 24 వ తేదీన వేవెల్ సూచనలు చర్చిస్తారు.

గాంధి నాయకత్వము

శంకరరావు దేవు పరమ విశ్వాసము

(మా ప్రత్యేక విలేఖరి)

పంచగని, జూను 15: 'ముసలాయన బాగా ఉత్సాహంగా వున్నందుకెంతయు సంతసించు చున్నాను' అని నేను శ్రీ శంకరరావు దేవుగారు నాతో చెప్పిరి. విడుదలయినరోజు పూనానుండి రాగానే 'సెలోకుమ్'వద్ద నేను అభిప్రాయము లు గావింపగా వారు పైవిధముగా చెప్పిరి. గాంధిగారి నాయకత్వములో దేవుగారు పరమవిశ్వాసము ప్రకటించిరి. ఆయన ఆరోగ్యంగా వున్నాడు. గడ్డంతీయించిన విషయమై ప్రస్తావింపగా ఆయనకొంటెగా నవ్వెను. పరిస్థితులలో ఆయన చాల బాధపడిరి. ఇంకను ఆయన పొత్తిగడుపునకు బెల్టు ధరించుచున్నారు. ఇదివరకంటె చాల ముసలివాడై పోయినట్లు కనిపించుచున్నాడు.

రాష్ట్రాహార పరిస్థితి

గోధుమల ప్రచారం నిలిపివేయుట

మదరాసు, జూను 16: మే 31 వ తేదీతో అంతమయ్యే పక్షమునుయొక్క రాష్ట్రాహార పరిస్థితినిగూర్చి చెల్పుచు ప్రభుత్వవారు, గోధుమల వాడుకమగూర్చి ప్రచారం యిచ్చుటను నిలిపివేస్తారనియు, నష్టాని కమ్ముగుమాని, అసలుధరకు విక్రయింతుమనియు నిలిపిరి. ఆహారధాన్యాలు సంతృప్తికరంగానున్నవి. మార్కెటులోనికి తగినంత సరఫరా వస్తున్నదనిరి.

"కడపజిల్లాలో రంజాన్ పండుగ చెడింది. మలబారు, దక్షిణకనరాజిల్లాలందు వానలు లేక సాగుళ్లు. టిన్నెవెల్లి, సేలంజిల్లాలలో మిగిలిన కోటా కోయంబటూరుకి పంపివేయుదుము.

మ్యూనిసిపాలిటీలు గనుకి 30,000 టన్ను బియ్యం సర్దుబడుచున్నవి. హైదరాబాదునుండి 10,000 టన్ను చోళ్లు, బెలూచిస్తానంనుండి 16,500 టన్ను జొన్నలు వస్తున్నాయి. గోధుమల విలువ సంతృప్తికరంగనుంది. ఈ పక్షంలో 9849 టన్ను బియ్యం 875 టన్ను జొన్నలు 749 టన్ను కాయధాన్యాలు దిగుమతి చేయబడినవి.

మదరాసులో గోధుమలు నేటి నుండి రూపాయికి 2 ప. 3½ అ. విక్రయించాలని కలక్టరు ఉత్తరువు చేసెను.

బళ్లారి, చిత్తూరుజిల్లాలనుండి ధార్వారు బిజ్రాధారులకు బెల్లం యెగుమతికి వర్తకులకు జులయి 1 నుండి అనుమతి పత్రాలివ్వబడును.

ఫలసాయముల ధరల నిర్ణయం

యుద్ధానంతరం వ్యవసాయ ఫలసాయముల ధరలుపడిపోయి రైతులకు నష్టంరాకుండా, వ్యాపార మాంద్యమేర్పడకుండా సరియైన ధరలు నిర్ణయించుటకు ప్రభుత్వం వారు తగు ఏర్పాటుచేయాలనియు, సరకు మార్కెటుపోయే మార్గాలు సరిచేసి, గిడ్డంగులు ఏర్పాటుచేసి, యిట్టి తగు సౌకర్యములాసంగి ధరలు నిలపెట్టాలనియు ప్రభుత్వంవారికి ఆంధ్రవాణిజ్య సంఘం వారు సూచించిరి.

మదరాసు మింటువీధి 280 నెం. గృహమందు శ్రీసరస్వతి ప్రాథమికోన్నత పాఠశాల ప్రారంభోత్సవమును మేయరుగారు శనివారం జరిపిరి. శ్రీ గ. రంగయ్యనాయుడుగారు, శ్రీమతి పట్టమ్మాళ్‌గార్లు విద్యాకార్యక్రమములనుగూర్చి ఉపన్యసించిరి.

కాస్మోపోలిటన్ పనివారి సభ శనివారం సాయంకాలం వి. వి. గిరిగారి అధ్యక్షతను నేపియరుపార్కువందు జరిగినపుడు, రా. ఘు వాచారిగారు,

టి. భాస్కరరావు

టి. భాస్కరరావు ఐ. సి. ఎస్. గారు, సేవలను సర్వీసు గ్రేట్యువిటీల అధ్యక్షులుగ వి. రామకృష్ణగారిపద్ద పనిపుచ్చుకొనుటకు కొంతకాలం వారితో కలిసి పనిచేయుదురు.

వి. రామకృష్ణగారు తరుభాత క్రొత్త ముఖ్య ఉద్యోగమునందు నియమింపబడుదురు.

రాజగోపాలాచారికి విన్నపం

తమిళనాడు కాంగ్రెసు శాసనసభ్యులు పలువురు సి. రాజగోపాలాచారిగారిని పార్టి సభ్యత్వమునకు ఎన్నడో యిచ్చిన రాజీనామా ఉపసంహరించుకొమ్మని కోరనిశ్చయించిరి.

కీ॥ శే॥ రామసుబ్బారెడ్డి

శ్రీరంగాగారి సానుభూతి

మిత్రులు శ్రీరామసుబ్బారెడ్డిగారు అకాలమరణ మందుట ఆంధ్రదేశమునకెంతో నష్టకారమైనది. వారు తెల్వవేత్త, ధర్మజీవి; నిష్పక్షపాతి యగు వ్యవహర్త. దేశాభిమానియై, రెండుమారులు కాంగ్రెసు పేర జైలుకుపోయివచ్చిరి. నెల్లూరోడ్డు ప్రెసిడెంటుగావుండి సర్వజనులకు తృప్తి కల్గించిన రాజకీయపుకెట్ట. నా కెంతగానో కావలసిన సైతాంగ మిత్రులు. వారిభార్య హిందూజనాలకు ఆదర్శప్రాయురాలగు ధర్మపత్ని. వారి కీనాడు కల్గిన కష్టమునకు దేశసేవకు లందరు సానుభూతి తెల్పుచుందురు. శ్రీరెడ్డిగారి సేవావ్రతము త్వరలో ఫలించి, దేశానికి స్వాతంత్ర్యం లభించుగాత.

కీ॥ శే॥ కాశీనాథుని బ్రహ్మయ్యగారు

నడివాడ, జూన్ 15: కృష్ణాజిల్లా ఎలకుర్రుగ్రామవాస్తవ్యులు శ్రీ కాశీనాథుని బ్రహ్మయ్యగారు కొంతకాలముగా అతిమూత్రవ్యాధిచే బాధపడుచు గత 11 వ తేదీ ఈ యూరిలో లింగైక్యము కొందరని తెల్వ చింతించుచున్నాను. వీరి వృద్ధజనకులు, భార్య పుత్రులు, ఇరువురుపుత్రికలు తీరని దుఃఖమున మునిగియున్నారు. శ్రీ బ్రహ్మయ్యగారు కీ॥ శే॥ కాశీనాథుని నాగేశ్వరరావుగారి సన్నిహిత జ్ఞాతి. సహృదయులు, సరస వర్తనులై బంధుమిత్రులకు విశేషాభిమాన పాత్రులై యుండిరి. చనిపోయేనాటికి వీరి వయసు 53 సం॥ లు. (సి. వి.)

అధికతర దేహబలము
అధికతర ప్రతిభను
జయించినది,

అతి బలాఢ్యుడైన 'భీముడు' మహాభారతయుద్ధమున మహాయోధుడును, గొప్ప ధనురాచార్యుడు నగు ద్రోణుని, అప్రతిమాన ప్రతి కంటె మించినట్లు నిరూపింపబడెను.

(మహాభారతము)

బలము, దార్ఢ్యము, ధాతుపుష్టి, జవసత్వములకు నమ్మకముగా వాడుడు.

రత్నప్రభ

ఏ కాలముగూడ సేవింపదగిన సాటిలేని జనరల్ టానిక్

(కెమిస్టు లందరివద్దను, స్టోరులలోను దొరకును.)

సేవక్ ఔషధాలయ నెం. 3, మహేశ్వరి (సీతాపూర్)

నమ్మకమైన శుద్ధ ఆయుర్వేదౌషధములకు మా పూర్తి కేటలాగును తెప్పించుకొనుడు.

SA 1

తెల్లని
యూనిఫారమ్ దుస్తులు
స్త్రీలకు అతిగౌరవమైనవి

మహిళగా ప్రస్తుతము మీరు మీ సైపుణ్యముల మృదుతత్వములో గాయముల బాధకు ఉపశమనము కలిగించుతూ, ప్రాణరక్షణచేయుచూ ఉండవలసిన స్థానము గాయపడిన సైనికులమధ్యగలదు.

భారతసహాయక సర్వీసు సర్వీస్‌లో (ఏ. ఎన్. ఎస్.) చేరి తెల్లనిదుస్తులు ధరించుట గర్వింపవలసిన విషయము. మానవకారుణ్య సందర్భమైన పనులన్నింటిలోనూ ఇది ఉత్కృష్టమైనది. ఇందులో మీకు నూతనమైన సౌఖ్యము గలదు. మీ అవసరముగల యీ సమయములో చేరుడు.

ఇందులో చేరుట యుద్ధకృషి చేయుట మాత్రమే కాదు. మీకు యిష్టంలేని యుద్ధానంతరము గౌరవప్రదమ్ము, స్వతంత్రముగలవృత్తి చేసుకొనుటకు యిందులోని అనుభవము చాలా ఉపకరించగలదు. గృహిణియై, మాతృమూర్తి కాగల స్త్రీకి వైద్యసంబంధమైన అనుభవము అమూల్యమైనదవడంలో, సాంఘికసేవకు అత్యంత ముఖ్యమయినదవడంలో సందేహమేలేదు.

ఏ. ఎన్. ఎస్. జీతము తగినంతగా హెచ్చింపబడినది. ఉదాహరణముగా కొత్తగా జనరల్ సర్వీసు జీతము నెలకు రూ. 135-175. బస, భోజనము, సేవకులతోసహా ఉచితము. లేదా, అవి లేకుండా జీతము నెలకు రూ 203-243. 17 నుండి 45 సంవత్సరముల వరకు వయస్సుగల యే స్త్రీఅయినను ఇందులో చేరవచ్చును. వీరు బ్రిటిష్ఇండియాలోనివారుగాని. స్వదేశ సంస్థానములలోనివారుగాని అయియుండవలెను ఇంతకుముందు అనుభవమేమియు అవసరములేదు. కాని, నర్సింగులో అనుభవము వున్నట్లయితే పెద్ద జీతములో చేరవచ్చును.

నర్సులను జాగ్రత్తగా చూస్తారు. తమంతట తామే ఏదేశాలకు వెళ్లదలచినవారు తప్ప, మిగతావారందరు ఇండియాలోని ఉద్యోగములలోనేనియమించబడుదురు

పూర్తివివరములకు లేక స్థిరపడిన సూపరింటెండెంటు సెంటు జాన్స్ అంబ్యులెన్సు బ్రిగేడ్ ఓవరసీస్, మద్రాసుకు వెంటనే వ్రాయండి. "అభ్యర్థన లందరూ ఆంగ్లమున ధారాళముగ సంభాషించుట, రచనచేయుట తెలిసియుండి, అప్లికేషన్ ఫారమ్‌ల కొరకు పెట్టికొన దరఖాస్తులను ఆంగ్లములో వ్రాయవలెను."

స్త్రీలకు
ఏ.ఎన్.ఎస్
సర్వోత్తమమైనది

కాదుగ్య దేవతలు

AAA 1202 TG